**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:340 | ఆదివారం, జూలై 13, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

- »చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- »కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- »న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-కు ఇదే ఛాన్స్
- »నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్






మిగతాది 2లో

## సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉంది: హరీశ్ రావు



గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో కేసీఆర్ ముందుచూపుతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో.. రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.
గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏంటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని చెప్పారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని పేర్కొన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు కూడా ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద 2కే రన్



మంగళగిరి: మూత్ర సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించేందుకు యూరాలజిస్టు సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద 2కే రన్ నిర్వహించారు. సుమారు వందమంది యూరాలజిస్టులు, మంగళగిరి వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మంగళగిరి ఎయిమ్స్ సంచాలకులు డాక్టర్ శాంతా సింగ్ ర్యాలీని ప్రారంభించారు. మూత్ర సంబంధిత వ్యాధులపై అవగాహన ఉంటే చికిత్స అందించడం సులభంగా ఉంటుందని వైద్యులు తెలిపారు. మందులు, శస్త్ర చికిత్సలు లేకుండానే కేవలం వైద్యుల సలహాలు పాటించడం ద్వారా అనేక మూత్ర సంబంధిత వ్యాధులను తగ్గించుకోవచ్చున్నారు. వీటిపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని ఏర్పాటు చేశామని వైద్యులు తెలిపారు.

# విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

ముంబయి: అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు
"ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దాం. ఈ కేసులో ఎన్నో టెక్నికల్ అంశాలు ఇమిడి ఉన్నాయి. అందుకే ఈ నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుంది" అని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. కాగా.. ఏఏఐబీ 15 పేజీలతో తాజాగా ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది.




మిగతాది 2లో

## హత్యకేసులో జనసేన నేత

### శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత సస్పెన్షన్

### జనసేన నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు

జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతను పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్ఠానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు- జనసేన హై కమాండ్ తెలిపింది.

2 లో

## వైసిపి నేతల హింసారాజకీయ ప్రవృత్తి

### పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

### ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు

ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు వైసీపీ శ్రేణులు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు గుప్పించారు.'చీకట్లో కన్ను కొడితే.. తలలు నరికేయండి' అని కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షులు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం చేసి ప్రజల మన్ననలు పొందాలని పదేపదే చెప్తూ ఉంటారన్నారు.

2 లో



## సంపాదకీయం

# ప్రైవేట్ సంస్థలకే నిర్మాణ బాధ్యతలు





భారత్%-%ఇంగ్లాండ్ మధ్య క్రికెట్ మ్యాచ్‌లు ఆసక్తితో చూస్తుండగా ప్రముఖ సిమెంట్ కంపెనీ వాణిజ్య ప్రకటన ట్యాగ్‌లైన్ ఒకటి నన్ను విశేషంగా ఆకర్షించింది. అదిలా ఉంది: As India Builds, India Grows. ఇది నూటికి నూరుపాళ్ల సత్యం. అవును, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ విస్తరణ మధ్య బలమైన సానుకూల సంబంధముంటుంది. రోడ్లు, వంతెనలు, రైల్వేలు, విమానాశ్రయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు మొదలైన వాటికి భవనాలు నిర్మించాలి. ఈ సామాజిక, సామూహిక సదుపాయాలను సమృద్ధిగా నిర్మించుకున్నప్పుడే ఆర్థిక వ్యవస్థ విస్తరణ సాధ్యమవుతుంది. ఈ మౌలిక సదుపాయాలను మనం సత్వరమే అభివృద్ధిపరచుకోవాలి. అయితే వాటిని ఎలా నిర్మించుకోవాలో మనం తెలుసుకుని తీరాలి.

జవహర్‌లాల్ నెహ్రూ ఒక గొప్ప నిర్మాత. ఆయనను ద్వేషించేవారు చేస్తున్న విమర్శలు నయా పైసా విలువలేనివి. 1947లో మన దేశ జనాభా 34 కోట్లు. అక్షరాస్యత రేటు కేవలం 12 శాతం. తన 17 ఏళ్ల ప్రధానమంత్రిత్వ కాలంలో నెహ్రూ ఎన్నో పాఠశాలలు, కళాశాలలు నిర్మించారు. ఐఐటీలు, ఐఐఎమ్‌లు, ఉక్కు కర్మాగారాలు, ఐఓసీ, ఓఎన్‌జీసీ, ఎన్ఎల్‌సీ, హెచ్ఏఎల్, బీహెచ్ఈఎల్, ఇస్రో, భాక్రానంగల్, హీరాకుడ్, దామోదర్ వ్యాలీ, ఇంకా ఎన్నో సమున్నత సంస్థలు, బహుళార్థ సాధక ప్రాజెక్టులు, పారిశ్రామిక సంస్థలకు ఆయనే అంకురార్పణ చేశారు, నిర్మించి అభివృద్ధిపరిచారు. ఇదంతా జరిగింది స్వాతంత్ర్య తొలి సంవత్సరాలలోను, అదీనూ విద్యా వ్యాప్తి చాలా తక్కువగా ఉన్న, సాంకేతికతలు అందుబాటులో లేని, మానవ వనరులకు నైపుణ్యాలు కొరవడిన కాలంలో అన్న వాస్తవాన్ని విస్మరించకపోతే నెహ్రూ నిర్మాణ సామర్థ్యం ఎంత మహోన్నతమైనదో అర్థమవుతుంది. నెహ్రూ నిర్మించినవి ఈ నాటికీ ఉన్నాయి, జాతి పురోగతికి అద్వితీయంగా దోహదం చేస్తున్నాయి. నెహ్రూ భారత్‌కు ఆర్థిక వనరులు తక్కువగా ఉండవచ్చునేమో కానీ, చిత్తశుద్ధి, అంకిత స్వభావం, ప్రతిభాపాటవాలు ఉన్న మానవవనరులు సమృద్ధిగా ఉన్నాయి.

క్రీస్తుశకం రెండవ శతాబ్దిలో చోళ చక్రవర్తి కావేరీ నదిపై గొప్ప ఆనకట్ట నిర్మించాడు. ప్రపంచంలో అత్యంత పురాతన ఆనకట్టలలో అదొకటి. నేటికీ ఉపయోగంలో ఉన్నది. వేలాది ఎకరాలకు సాగునీటి సదుపాయాన్ని కల్పిస్తున్నది. అంతకంటే ముఖ్యంగా వరదల నియంత్రణకు ఇతోధికంగా తోడ్పడుతోంది. భారత్ నేటికీ ప్రతి రోజూ ఈ మహా నిర్మాణ కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నది. అయితే ప్రైవేట్ రంగంలో నిర్మాణాల, ప్రభుత్వ రంగంలో నిర్మాణాల నాణ్యత, మన్నిక మధ్య ఎంత వ్యత్యాసమున్నదో ప్రతి పౌరుడికీ బాగా తెలుసు. ఈ రెండు విధాల నిర్మాణ కార్యకలాపాలలోనూ కాంట్రాక్టర్లు పాల్గొంటున్నారు. అయితే వారు ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు వేర్వేరుగా ఉంటున్నాయి. నిర్మాణ ప్రక్రియలూ భిన్నమైనవి. ప్రజల ధనంతో ప్రభుత్వ రంగంలో జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాల తీరుతెన్నులను పరిశీలిద్దాం. ప్రైవేట్ నిర్మాణ కార్యకలాపాల నాణ్యత ఎంపిక చేసుకున్న ఆర్కిటెక్ట్, నియమించుకున్న కాంట్రాక్టర్, నిధుల లభ్యతపై ఆధారపడి భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ నిర్మాణ కార్యకలాపాలు, మరీ ముఖ్యంగా జాతీయ ప్రాధాన్యమున్న ప్రాజెక్టులకు భూమి, నిధుల పరంగా అవరోధాలు ఉండవు. అయితే మనం చూస్తున్నదేమిటి? హైవేలు, కొత్త రోడ్లు నిర్మాణమయి అవగానే కుంగిపోతున్నాయి. మురుగునీటిని తీసుకువెళ్లే కాలవలు లేదా గొట్టాలు పగిలిపోయి రోడ్లపై మురుగునీరు వెల్లువెత్తుతోంది. దేశ రాజధానిలోని అశోకా రోడ్డులో గత 18 నెలల్లో మురుగునీటి గొట్టాలు పగిలిపోవడం, రోడ్డు కుంగిపోవడం మూడుసార్లు సంభవించింది. రోడ్లు గుంతలమయమైపోతున్నాయి. ఆ బాటల్లో ప్రయాణిస్తున్న వాహనాలు ఆ గుంతల్లో పడిపోతున్నాయి. గ్వాలియర్‌లో రూ. 18 కోట్ల వ్యయంతో నిర్మాణమైన ఒక రోడ్డు 15 రోజులలోనే కుంగిపోయింది. గుజరాత్‌లోని మోర్బిలో మరమ్మతు నిర్వహించి వాహనాల రాకపోకలకు పునఃప్రారంభించిన ఒక వంతెన నాలుగు రోజులలోనే కూలిపోవడంతో 141 మంది మరణించారు. సరైన అర్హతలులేని కంపెనీకి ఆ వంతెన మరమ్మతు, పునరుద్ధరణ పనులను అప్పగించినట్టు విచారణలో వెల్లడయింది. సదరు కాంట్రాక్టర్ నాసిరకం సామగ్రిని ఉపయోగించడం వల్లే వంతెన కూలిపోవడం జరిగింది. బిహార్‌లో వంతెనలు నిర్మాణంలో ఉన్నప్పుడో లేదా నిర్మాణమైన వెంటనే కూలిపోతేనో ఆశ్చర్యపోయేవాళ్లు ఎవరూ ఉండరు సుమా! ఒక వంతెన అయితే నిర్మాణంలో ఉండగానే మూడుసార్లు కూలిపోయింది! ఎంత సమయం, మరెంత ధనం వృథా! ఇందుకు పలు కారణాలు ఉన్నాయి. మొట్టమొదటి కారణం జవాబుదారీతనం పూర్తిగా లోపించడమే. ఒక వినాశనకర ప్రాజెక్టుకు పలువురు అధికారులు బాధ్యులయితే అంతిమంగా ఆ నష్టానికి ఏ ఒక్కరూ జవాబుదారీ కాదు అన్న రీతిలో పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతారహితంగా వ్యవహరించడం సాధారణమైపోయింది. రాజకీయ అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? అపరిమిత ఆర్థిక లబ్ధిని సమకూర్చే మంత్రిత్వశాఖల విషయమై మంత్రుల మధ్య తీవ్ర పోటీ ఉంటోంది. చాలా రాష్ట్రాలలో 'రేట్ కార్డ్' ఉన్నది. ప్రాజెక్టులను అధ్వానంగా అమలుపరచడంలో కొన్ని విభాగాలు/ఏజెన్సీలు అప్రతిష్ఠను మూటకట్టుకుంటున్నాయి. ఈ విషయంలో పీడబ్ల్యూడీలు అగ్రగామిగా ఉన్నాయి. తక్కువ వ్యయ గృహ నిర్మాణాలు చేసే (ఇవి నిజానికి కాంక్రీట్ మురికివాడలు) డీడీఏ మొదలైన వాటి తీరుతెన్నులు కూడా ప్రశస్తంగా ఉండడం లేదు. హైవేస్, రైల్వేస్ పని తీరుకూడా ఇదే రీతిలో అధ్వానంగా ఉంటోంది.ప్రభుత్వ రంగంలో నిర్మాణ కార్యకలాపాలు సమర్థంగా, ప్రజోపయోగకరంగా లేకపోవడమనేది ఒక క్లిష్ట సమస్య. అపరిష్కృతంగా కొనసాగుతున్న ఒక చిక్కుముడి. సాహసోపేతంగా అసాధారణ చర్యలు చేపట్టినప్పుడే అది పరిష్కారమవుతుంది. ఇందుకు సామాజిక, సామూహిక సదుపాయల నిర్మాణంలో ప్రభుత్వ ఏజెన్సీల ప్రమేయాన్ని దశల వారీగా తొలగించాల్సి ఉన్నది. ఇటువంటి 'సంస్కరణల'కు గతంలో ప్రయత్నాలు జరిగాయి, విఫలమయ్యాయి. మరోసారి అటువంటి సంస్కరణలకు ప్రయత్నించినా మళ్లీ విఫలమవడం ఖాయం. మార్గాంతరమేమిటి? టెలీకమ్యూనికేషన్స్, విద్యుత్ పంపిణీ, రవాణారంగం, మైనింగ్, చమురు, సహజవాయువు అన్వేషణ తదితర రంగాలలో ప్రైవేటీకరణ పరిస్థితులను మెరుగుపరిచింది.

# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది


మొదటిపేజీ తరువాయి

న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

## టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర



వెయ్యిమంది అన్యమతస్థులు ఉన్నారని అనడం శుద్ధ అబద్ధమని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి లెక్కల ప్రకారమే 20 మంది ఉన్నారని తెలిపారు.శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో ఉన్న వెయ్యి మంది అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలని బండి సంజయ్ హెచ్చరించారని.. పూర్వ అధ్యక్షుడిగా బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు. బండి సంజయ్ కామెంట్స్ శ్రీవారి ఆలయంపై దాడిలా ఉందని మండిపడ్డారు. దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని పోకుండా.. ఇంత పెద్ద బండ టీటీడీపై వేయటం సబబుగా లేదన్నారు. టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులను గుర్తించామని ఆరు నెలల క్రితం టీటీడీ బోర్డు ప్రకటించిందని.. కానీ ఇప్పుడు బండి సంజయ్ మాత్రం వెయ్యి మందికి పైగా ఉన్నారని చెబుతున్నారని భూమన అన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన వద్ద ఆధారాలు ఉంటే తెలపాలని భూమన సవాల్ చేశారు. దాదాపు 20 శాతం మంది అన్యమత ఉద్యోగులు టీటీడీలో ఉన్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యల సారాంశమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ హెచ్చరిక చేసి 24 గంటలు అయ్యిందని.. ఇప్పటి దాకా టీ-టీ-డీ చైర్మన్, ఈఓ, ప్రభుత్వం, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కానీ దీన్ని ఖండించలేదన్నారు. వీరంతా బండి సంజయ్‌కి లొంగిపోయారా? ఆయన చెప్పింది నిజమని సమర్థిస్తున్నారా అని నిలదీశారు. కేంద్ర మంత్రి ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పాలక మండలిని, టీటీడీ ఉద్యోగులను తీవ్రంగా అవమాన పరిచేలా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

మొదటిపేజీ తరువాయి

ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. జూన్ 12న ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో ఫ్లైట్‌లో ఉన్న 240 మంది ప్యాసింజర్లతో పాటు ఇతరులు ప్రాణాలు కోల్పోయారు.

## హత్యకేసులో జనసేన నేత

మొదటిపేజీ తరువాయి

ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది. కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(24) చైన్నెలో దారుణ హత్యకి గురయ్యాడు. చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు.ఈ క్మంలో జనసన ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేసింది.

## వైసిపి నేతల హింసారాజకీయ ప్రవృత్తి

మొదటిపేజీ తరువాయి

కానీ వైసీపీ వారు మాత్రం హత్యలు చేయండి.. తలలు నరకండని చెప్తున్నారంటే వారి పార్టీ ఆలోచనలు, నాయకుల మానసిక పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థమవుతుందన్నారు. హింస, విధ్వంసం వైసీపీ పాలసీ అని పేర్నినాని వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమైందని ఎమ్మెల్యే విమర్శించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రజాప్రతినిధులు చేసే ప్రతీ పనిని ప్రజలు నిశితంగా గమనిస్తారన్నారు. తప్పు జరిగితే క్షమించను అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారని గుర్తు చేసిన ఎమ్మెల్యే.. వైసీపీ నేతలు మాత్రం విధ్వంసమే పరమావధిగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. రెంటపాళ్లలో వైసీపీ కార్యకర్త రప్పా.. రప్పా.. అని ప్లకార్డు పట్టుకుంటే.. మీడియా సమక్షంలో దానిని సమర్థించారంటే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా, మాజీ సీఎంగా ప్రజాప్రతినిధులకు ఇచ్చే స్ఫూర్తి ఇదేనా అని జగన్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రప్పా.. రప్పా.. నరికేస్తాం.. అనేది వైసీపీ తీసుకువచ్చిన రాజారెడ్డి రాజ్యాంగమని విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం, అక్రమ మైనింగ్, భూ దందా, అవినీతి సొమ్ముతో పేర్ని నాని విర్రవీగి వ్యవహరిస్తున్నారని.. ఎన్నికల ఫలితాలను గుర్తు చేసుకోవాలని హితవుపలికారు. గత ప్రభుత్వ పాలనలో బీచ్ రోడ్డులో పూరి గుడిసెలకు నిప్పు పెట్టడం, ప్రజా రక్షణ కోసం పని చేసే పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడం అనేది నిజమా..? కాదా..? అని ప్రశ్నించారు. 'రప్పా.. రప్పా అని టీ-వీల ముందు కాదు.. మచిలీపట్నంలో నువ్వు అక్రమించిన వెయ్యి గజాల తమ్మిన వారి సత్రం దగ్గర కానీ, నువ్వు కబ్జా చేసిన కోటా జయరాం పొలం వద్ద కానీ, రంగనాయక స్వామి గుడి దగ్గరకు కానీ వెళ్తే అక్కడి స్థానికులు నీ రప్పా.. రప్పా.. సంగతి చెప్తారు' అంటూ బోడె ప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఏపీలో 5 నగరాలకు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు.. ప్రకటించిన కేంద్రం

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, గుంటూరుకు అవార్డులు దక్కాయి. జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డును విశాఖ నగరం దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో మినిస్టీరియల్ అవార్డుకు రాజమహేంద్రవరం ఎంపికైంది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయి.

# భద్రాచలం పట్టణంలో తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నఇసుక లారీలను నియంత్రించండి.

● పోలీసు వారికి కంప్లైంట్ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు

**జనసముద్రం న్యూస్ జూలై 12 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

చర్ల వైపు నుండి భద్రాచలం పట్టణంలోకి ఇరువైపుల నుండివస్తూ వేగంగా తిరుగు తున్న ఇసుక లారీల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ కారణంగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఈ విషయంలో పోలీసులు జోక్యం చేసుకొని ఇసుక లారీల వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని భద్రాచలం పట్టణ ఎస్సై బి. రామకృష్ణకు కాంగ్రెస్ నేతలు వినతి పత్రం ఇచ్చారు. పట్టణంలోకి ఇరువైపులా వేగంగావస్తున్న ఇసుక లారీల వల్ల చర్ల వైపు వెళ్లేరహదారి లో ఉన్న నన్నప నేని మోహన్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుకుంటున్న



విద్యార్థులు వేగంగా, వస్తున్న ఇసుక లారీల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భయాందోళనలకు గురవుతు, పిల్లలను స్కూళ్లకు పంపాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. ప్రతినిత్యం ట్రాఫిపిక్. అధికంగా ఉండే అంబేద్కర్ సెంటర్లో గతంలో జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో రోడ్లు శుభ్రం చేసే పంచాయతీ కార్మికురాలు మృతి చెందడం జరిగిందని, అతివేగంగా నడుస్తున్న ఇసుక లారీల వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని . ఇసుక లారీలను నియంత్రించాలని పట్టణ ఎస్సై కి కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తంబళ్ల. కృష్ణార్జునరావు, యక్కటి. శ్రీనివాసరావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జెట్టి. రామకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి. శేఖర్, పచ్చల. రాజారత్నం తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం పట్టణంలో కోర్రాజుల గుట్ట సెంటర్ అంబేద్కర్ సెంటర్ బస్టాండ్ ముందు మానస హొటల్ ఎదురుగా "నిత్యం" రద్దీగా ఉండే ప్రదేశంలో భారీగా వేగంతోవస్తున్న ఇసుక లారీల వల్ల పెద్దపెద్ద "గుంతలు" పడ్డాయని, భారీ లోడుతోవేగంగా వస్తున్న ఇసుక లారీలను నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ వారు పోలీసులను కోరారు.

# పిఆర్టి యుటిఎస్ జిల్లా శాఖ మహిళా విభాగం ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్ బాబా గౌడ్**

జగిత్యాల పట్టణ లోని ఓల్డ్ హైస్కూల్లో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారం ఇది మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా భావిస్తారు. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన అందం పెరగడమే కాకుండా వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని వారన్నారు మరో ముఖ్య అతిథి జగిత్యాల రూరల్ మండల



విద్యాధికారి గాయత్రి మాట్లాడుతూ పురాణాల ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ సౌభాగ్యవంతురాలు అవుతుందని మరియు భర్తతో సంతోషంగా ఉంటుందని నమ్ముతారు గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు



అనిత, వసంత రాణి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసంత, చందన, అనిత రాష్ట్ర కార్యదర్శిలు అనూజ, జిల్లా నాయకులు ప్రశాంతి, శ్రీదేవి పద్మ, సరోజ, అర్చన, సునీత, శ్రీలత, మోహిని, మునీంద్ర, సువర్ణ, ప్రశాంత్ ,రేఖ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దొడ్డ నారాయణరావు జోహార్లు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం

**జన సముద్రం న్యూస్ జూలై13 హుజూర్నగర్ నియోజకవర్గ సూర్యాపేట జిల్లా ప్రతినిధి అలవాల రవి**

నమ్మిన ఆశయాల కోసం సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోవడంలో కొందరు మాత్రమే చివరి వరకు మిగులుతారు. అటువంటి వారిలో కామ్రేడ్ దొడ్డ నారాయణరావు గారు ఒకరు. కమ్యూనిస్టుగా జీవించడమే కష్టతరమైనటువంటిది, అందులో జీవితాంతం కమ్యూనిస్టుగా ఉండటం అన్నది త్యాగాలతో కూడినది. ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరంతరం పోరాటాలతో ఆయన జీవితం కొనసాగింది. కామ్రేడ్ దొడ్డ నర్సయ్య గారు ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి కమాండర్ గా సాయుధ దళ నాయకుడు.



ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో అన్నదమ్ములు ఇద్దరు కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై చివరి వరకు పార్టీలోనే తమ జీవితాలను గడిపారు. గత రాత్రి ఆయన కన్నుమూశారని వార్త కొన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నది. చిలుకూరు బాపూజీ గ్రంథాలయం స్వర్ణోత్సవంలో వారితోపాటు మమ్మల్ని కూడా కలుపుకొని చిలుకూరు గ్రామంలో మహామహులను రప్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎప్పుడు నారాయణరావు గారిని కలిసిన ప్రజా సమస్యలని ముందు పెట్టేవారు. చివరి వరకు కూడా మద్యపాన నిషేధం పై ఆయన తన వంతు పాత్రను నిర్వహించారు. ఎవరేమనుకున్నా ప్రజాహితం కోరారు. దొడ్డ నారాయణరావు గారికి జోహార్లు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం.

# రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి పాలాభిషేకం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.13) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42% శాతం రిజర్వేషన్ కల్పించినందుకు బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి మరియు బీబీనగర్ పట్టణ



అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,పాక్స్ డైరెక్టర్ లక్ష్మయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ లు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,హెూలియా దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్,సామల వేణు, రొడ్డ శ్రీనివాస్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, దాతరి రవి, నరసింహారెడ్డి, గోరుగంటి నరేష్, మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల జంగయ్య, కాసుల సత్యనారాయణ, సుధాకర్, రాళ్ల బండి వెంకటేష్ గౌడ్, నారగోని మహేష్ గౌడ్,మంగ అశోక్,పంజాల శ్రీనివాస్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, పొట్ట వెంకటేష్, యువజన నాయకులు పంజాల వేణు గౌడ్, వేణు గౌడ్, సాయి గౌడ్, పొట్ట శరత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి.

● మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి.

● బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

**జూలై 12చింతపల్లి (జనసముద్రం న్యూస్ )**

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైఖ్య నగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.గొల్లపల్లి గ్రామం సమైక్య నగర్ లో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి ఆయన కోరారు.అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.



# నిర్మల్ జిల్లా బాసరలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**

నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ. సరస్వతి దేవి ఆలయంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి. కొండ సురేఖ. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనంతో పాటు, రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు. అనంతరం, దేవస్థాన ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకోసం సౌకర్యాల విస్తరణ, క్యూలైన్లు, నీటి వసతులు, వీధి దీపాలు, టాయిలెట్లు వంటి పలు మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. సందర్భంగా మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి. బాసర దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోంది. భక్తులు భక్తిశ్రద్ధలతో, సౌకర్యవంతంగా దర్శించుకునేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. పుణ్యక్షేత్రాల అభివృద్ధి రాష్ట్రంలో ధార్మిక పర్యాటకాన్ని కూడా బలోపేతం చేస్తుంది. అని మంత్రి కొండ సురేఖ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గడ్డం వివేక్ వెంకటస్వామి కార్యాలయం. మంత్రి. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ.



# మానుకోట నియోజకవర్గంలో దవాఖానలు అభివృద్ధి చేయండి.....

● ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 13**

మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని వారికి మారుమూల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు అని పేద ప్రజల సౌకర్యర్థం నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని ,మరియు గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖాన గా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వర్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి పత్రం అందజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా "భూక్య మురళీ నాయక్.. దానికి సానుకూలంగా స్పందించినా మంత్రి వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు.....



# శ్రీ వాల్మీకి ఆవాసం లో గోడిశెల రాజేశం గౌడ్ మనుమరాలి పుట్టినరోజు వేడుకలు

● ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**

జగిత్యాల పట్టణంలో శ్రీ వాల్మీకి ఆవాసం సేవ భారతి లో మాజీ మంత్రి రాజేశం గౌడ్ మనుమరాలు సమీరా 8వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆవాసం విద్యార్థులకు ఒక రోజు భోజనం వసతి కల్పించగా ముఖ్య అతిథిగా హాజరై ఆవాసం విద్యార్థులకు భోజనం వడ్డించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి, సీనియర్ నాయకులు మానాల కిషన్,గుడాల రాజేశం గౌడ్,నక్కల రవీందర్ రెడ్డి,వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజకుమార్, గుర్రం రాము,హరీష్,గుమ్ముల అంజయ్య,జంబర్తి శంకర్, కోటేశ్వర రావు,ప్రవీణ్ రావు,అశోక్ రావు, రాజేశ్వర్,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసిన మేరా సంఘం నాయకులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.13) జనసముద్రం ఘట్కేసర్:-**

బోయిన్ పల్లిలో మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ తో కలిసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మేరా సంఘం నాయకులు కలవడం జరిగింది.ఈ సందర్భంగా మేర సంఘం సభ్యులు ఘట్కేసర్ మున్సిపాలిటీలో నిర్మిస్తున్న మేర సంఘం భావన నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న చెక్కును అధికారులతో మాట్లాడి వెంటనే నిధులు విడుదల అయ్యేటట్టు చూడాలని మేర సంఘం భవనం నిర్మాణం పూర్తి చెయ్యాలని.మేరా సంఘం భవనం త్వరలో ప్రారంభించేటట్టు చొరవ తీసుకోవాలని మల్లారెడ్డిని సంఘం సభ్యులు కోరడం జరిగింది.వారి వినతిని మల్లారెడ్డి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలో నిధులు విడుదల అయ్యేటట్టు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేరా సంఘం సభ్యులు ములుగురి రమేష్,ఆదిమూలపు శ్రీనివాస్,కాంట్రాక్టర్ అల్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పీటిసి లూనావత్ ప్రియాంక ప్రశాంత్ ఘనంగా జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 13**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మాజీ జెడ్పీటిసి లూనావత్ ప్రియాంక ప్రశాంత్ జన్మదిన మాజీ ఎమ్మెల్యే శంకర్ అన్న కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్ జనరల్ సెక్రెటరీ నర్సింగ్ వెంకన్న కిషన్ మాజీ సర్పంచ్ బొబ్బ వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ గుగులోతు రామచందర్ నాయక్ ఏ ఎం సి మాజీ డైరెక్టర్ ధరావత్ బాలునాయక్ సురేష్,వినోద్, సామ్రాట్ తేజావత్ మంగీలాల్, రాంబాబు, నవీన్, బిక్షపతి,మహేష్, తదితరులు పాల్గొన్నారు



# నర్సింగ్ విద్యకు చిరునామా... 'మారుతి నర్సింగ్ కళాశాల'

- నేటి యువతకు స్ఫూర్తిదాయకం 'డా.ఎస్.ఎల్.కాంతారావు'
- ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- ఉచితంగా కేన్సర్ నిర్ధారణ, కంటి శస్త్ర చికిత్సా శిబిరాల నిర్వహణ
- సేవే పరమావధిగా... అలుపెరగని పోరాటం

**జన సముద్రం న్యూస్, జూలై 12 (భద్రాచలం)**

భద్రాచలం ఏజన్సీలో నర్సింగ్ విద్యకు చిరునామా మారుతి నర్సింగ్ కళాశాల నిలిచిందంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వ వైద్యుడిగా సేవలందించి అదే ఆసుపత్రికి సూపరిండెంట్గా విధులు నిర్వహించారు. తాను సమాజానికి ముఖ్యంగా ఏజన్సీ ప్రాంత పేద, ఆదివాసీ గిరిజనులకు ఏదో చేయాలనే సంకల్పంతో 'మారుతి నర్సింగ్ కళాశాల'ను స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించారు... కల్పిస్తున్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో-ఆర్డినేటర్గా ఏజన్సీ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్నారు. ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు, కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఎంతో మంది ఈ ప్రాంత పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తూ ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. స్ఫూర్తి ప్రధాత, పేదల పక్షపాతి, సేవాతత్పరులు, మానవతావాది డా.ఎస్.ఎల్.కాంతారావు గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం.

ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో ప్రభుత్వ వైద్యుడిగా సేవలందించి అనంతరం అదే



ఆసుపత్రి సూపరిండెంట్గా విధులు నిర్వహించారు డా.ఎస్.ఎల్.కాంతారావు. అనంతరం ఏజన్సీ ప్రాంత యువత భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు 'మారుతి నర్సింగ్ కళాశాల'ను స్థాపించారు. నాటి నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీష్ ఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది విద్యార్థినులకు కళాశాల ద్వారా నర్సింగ్ విద్యనందించారు. అందిస్తూనే ఉన్నారు. మారుతి నర్సింగ్ కళాశాల'లో విద్యనభ్యసించిన విద్యార్థినులు ఎంతో మంది నేడు దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారనేది అక్షర సత్యం.

**- ఆధునిక వైద్యాన్ని ఏజన్సీ ప్రజలకు చేరువ చేస్తూ... ఏజన్సీ ప్రజల మన్ననలు పొందుతూ**

తన వయస్సును ఏమాత్రం లెక్క చేయకుండా ఏజన్సీ ప్రజలకు ఆధునిక వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు 'డా.ఎస్.ఎల్.కాంతారావు' అలుపెరగని యోధులా శ్రమిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. నా జీవితం సుఖంగా ఉంది, ఇవన్నీ నాకెందుకులే అని పరిస్థితి ఆయనకున్నా... అలా ఉండకుండా, తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా నిరంతరం ఏజన్సీ ప్రజానీకానికి సేవ చేసేందుకు ముందుకు సాగుతున్నారు. సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా బాధితులకు రక్తం అందించేందుకు రక్తదాన శిబిరాలు, ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తూ సేవే పరమావధిగా అలుపెరగని పోరాటం చేస్తున్నారు.

**- నర్సింగ్ విద్యకు చిరునామా... 'మారుతి నర్సింగ్ కళాశాల'**



విద్యార్థినులు జీవితంలో త్వరగా స్థిరపడాలంటే ముందుగా వారు ఎంచుకునేది నర్సింగ్ విద్యనే. ఏజన్సీ ప్రాంతంలో నర్సింగ్ విద్యకు చిరునామాగా 'మారుతి నర్సింగ్ కళాశాల' నిలిచిందని చెప్పవచ్చు. మారుమూల ఏజన్సీ ప్రాంతంలో నర్సింగ్ విద్యపై మక్కువ ఉండి, చదివేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా... సాయమంటే లేదు, కాదు అనే మాట కూడా చెప్పని, చెప్పలేని డా.ఎస్.ఎల్.కాంతారావు సార్ అండగా ఉండగా మేము ఎలాగైనా నర్సింగ్ విద్యను అభ్యసిస్తామని నేడు ఎంతో మంది మారుమూల పేద, ఆదివాసీ గిరిజన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో చెబుతున్నారంటే అతిశయోక్తి కాదు. విద్యార్థుల భవిష్యత్ గురించి అనుక్షణం పరితపించే గొప్ప వ్యక్తి డా.ఎస్.ఎల్.కాంతారావు, క్రమశిక్షణ, చదువు విషయంలో ఎంతో కఠినంగా ఉంటారని ఇదంతా. తమ భవిష్యత్ గురించేనని పలువురు కళాశాల విద్యార్థినులు అభిప్రాయపడటం గమనార్హం. మారుతి కళాశాల అంటే మనదే... అనే విధంగా ఈ ప్రాంత ప్రజలు, నర్సింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భావిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మున్ముందు కూడా 'మారుతి నర్సింగ్ కళాశాల' ద్వారా ఏజన్సీ ప్రాంత యువతకు మంచి భవిష్యత్తు ప్రసాదించాలని ఈ ప్రాంత ప్రజానీకం ఆకాంక్షిస్తుంది.

# ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషనులు అమలు.. సీఎం రేవంత్ రెడ్డికి మైనంపల్లి హనుమంతరావు కి పాలాభిషేకాలు

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ జూలై 12 మల్కాజిగిరి నేరేడ్మెట్ :**



మైనాంపల్లి హనుమంతరావు ఆదేశాలతో శనివారం 12/07/2025 నాడు నేరేడ్మెట్ చౌరస్తా లో కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసినందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి మాజీ కౌన్సిలర్ లు ఎస్ ఆర్ ప్రసాద్, పి చంద్రశేఖర్, ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పి. చంద్ర శేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్. చంద్ర శేఖర్, కుట్టి శ్రీను, గోకుల్ కుమార్, ప్రభ, జై జై నగర్ బాల రాఘవన్, 136 డివిజన్ ప్రేసిడెంట్ చిర్ర రాజలింగం, వర్కింగ్ ప్రేసిడెంట్ యాది, జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ ప్రవీణ్ జాన్సన్, వైస్ ప్రేసిడెంట్ ప్రేమ్ కుమార్ చికోటి మహేష్ మోహన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కృష్ణ రాజు సాయి నాయుడు మధు రెడ్డి నారాయణ రెడ్డి శంకర్ భాష అజయ్ రవీందర్ మురళి బాల ప్రసాద్ నర్సింగ్ రావు మనోజ్ మహిళా నాయకురాలు జనరల్ సెక్రెటరీ సుధా నాయుడు మైథిలి మల్లిక విజయలక్ష్మి కవిత లక్ష్మి సుధా మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రవణా నక్షత్రం 13 న స్వర్ణగిరి దేవస్థానంలోజన్మ నక్షత్రం రోజున గిరి ప్రదక్షణ.. జై శ్రీమన్నారాయణ

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



భువనగిరి పట్టణంలోని జులై 13 2025 ఆదివారం రోజు శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం రోజున ఉదయం 6:00 గంటలకు తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం కలదు. ముఖ్య ప్రకటన 13న ముఖ్యంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాం. కావున మహిళా భక్తులందరూ 10 నుంచి 12 , 20 మంది వరకు ఒకే రకం చీరలను ధరించి అధిక సంఖ్యలో రాగలరు. ఇలా 10 నుంచి 20 మంది మహిళలు వేరువేరు గ్రూపులుగా చీరల రంగులను ఎంచుకోగలరు. మహిళలందరిచే కోలాటాలతో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుంది. అలాగే చిన్నపిల్లలకు శ్రీకృష్ణుడి వేషం ,శ్రీరాముడివేశం , వెంకటేశ్వర స్వామి వేషం సత్యభామల వేషం మరె ఇతర వేషధారణలతో పిల్లలను తీసుకు రాగలరు. ఆ రోజు వేకువజామున స్వర్ణగిరి దివ్య క్షేత్రం కు రాగలరు. 13న గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులందరూ హిందూ సాంప్రదాయ దుస్తులతో స్వామివారి పాదాల వద్దకు రాగలరు. తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- లబ్ధిదారుడికి ఎల్ఓసి అందజేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.13) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘట్కేసర్ మున్సిపాలిటీ బాలాజీ నగర్ కు చెందిన మొహమ్మద్ వహీద్ కు అనారోగ్య కారణంగా హైదరాబాదులోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో అత్యవసరంగా శాస్త్ర చికిత్స



చేయాల్సిన అవసరం ఉన్నందున దానికి అయే ఖర్చుల నిమిత్తం మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి సుమారుగా రెండు లక్షల (2.00.000/-) రెండు లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని మొహమ్మద్ వహీద్ కుటుంబ సభ్యుడైన జహంగీర్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో తమకు చామకూర మల్లారెడ్డి ఉండడం తాము చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని,ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం చాలా అదృష్టమని,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అబ్దుల్ అజీజ్ ( అన్ను భాయ్) తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ కి నామినేట్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని ఎస్ ఎ సంపత్ కుమార్ వినతి పత్రం.

- ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా సంపత్ కుమార్ సంస్కృత ఎన్నికల సమావేశం
- సంపత్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలుకులు సేవాదళ్ నాయకులు



**జన సముద్ర న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయం లోని ఏఐసీసీ కార్యదర్శిఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ సంపత్ కుమార్ విచ్చేసిన సందర్భంగా వారికి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ ఆధ్వర్యంలో సేవాదళ్ కి నామినేట్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని వారికి వివరణ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జిల్లా అధ్యక్షులుగా నల్గొండ చైర్మన్ గా మరియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గత 25 సంవత్సరాల నుంచి పార్టీకి వినియోగంగా క్రమశిక్షణగా పార్టీ కార్యక్రమాల్ని అధిష్టానం ఇచ్చినటువంటి సందేశాన్ని సూచాతప్పకుండా పాటిస్తూ రాష్ట్రంలో దేశంలో పార్టీ ఢిల్లీ మధ్యప్రదేశ్ కర్ణాటక రాజస్థాన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తిరుపతి బెంగళూరు ఆదేశం మేరకు శిక్షణా తరగతులకు ట్రైనింగ్ క్యాంపులకు కుటుంబాలకు దూరమై రోజుల తరబడి పార్టీకి పనిచేసి ఇవాళ ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ గారికి దరఖాస్తు ఫారాలను అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సేవాదళ్ పిట్టల బాలరాజ్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సామల రవీందర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరేకారి శీను బత్తిని జితేందర్ గౌడ్ మండల పార్టీ సేవల అధ్యక్షుడు టౌన్ అధ్యక్షుడు ఠాకూర్ ప్రకాష్ రవీందర్ రెడ్డి నరసింహ ఉమాకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె (ఐ జె యు) జగిత్యాల జిల్ల ప్రెస్స్ నూతన కమిటీని సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**

భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటియుడబ్ల్యూజె (ఐజె యు) కమిటీని సన్మానించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బేజ్జంకి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్ , చింత నరేష్, మనోజ్, లతోపాటు సభ్యులందరినీ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,పుప్పాల సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లీ కాశీనాదం,బొనగిరి దేవయ్య, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు,నారెందుల శ్రీనివాస్ ,వేముల దేవారజం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,సంగం గంగాధర్, గదాసు



భూమయ్య, మ్యనా సుధాకర్, ఎడమల వెంకట్ రెడ్డి,తుణికి అంజన్న,శీల గంగారాం,లవంగం గంగాధర్, రాపర్తి రవి, వీరన్న, బోందుకురి శ్రీనివాస్, కొక్కుల ఆంజనేయులు, షీలా గంగారాం, బోగ దేవాన్న,బండి సత్యనారాయన, గడ్డల సుఘునకర్, కట్ట రామకృష్ణ, పరంకశుం రవీందర్, వియచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 12 ( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో శనివారం పోచమ్మ బోనాలు వైభవంగా జరిగాయి. స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోచమ్మ బోనాలు ఉత్సవంలో రజకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అలంకృత బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ళతో పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు. గ్రామంలోని పలు వీధుల గుండా బయలుదేరిన బోనాల జాతర ప్రధాన వీధి గుండా బయలుదేరి పోచమ్మ దేవాలయముకు చేరుకున్నారు. బోనంలోని పులగం వంటలతో అమ్మవారికి నివేదన చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాకాలం ఆరంభంలో ప్రతి సంవత్సరం బోనాల జాతర నిర్వహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు వివరించారు. పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలని, పిల్లా పాపలతో కుటుంబాలు చల్లగా ఆరోగ్యకరంగా ఉండేలా చూడాలని అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ బోనాల జాతరలో రజక సంఘం నాయకులు రజక కుటుంబాల్లో ని మహిళలు ,పిల్లలు ,పెద్దలు వారి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి అడుగడుగున జన నీరాజనం

- వెంకటాపురంలో త్రాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు
- తక్షణమే స్పందించి పది నిమిషాల వ్యవధిలోనే త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

**కొత్తచెరువు, జన సముద్రం న్యూస్, జూలై 13:-**

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా పిఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఐదువేల రూపాయలు రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కేసాపురం పంచాయతీలో నిర్వహించిన ఇంటింటికి తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులను వెంకటాపురానికి రప్పించి పది



నిమిషాల్లోనే నీటి సమస్యను తీర్చడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం కొనసాగుతోందని తెలియజేశారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు మరియు రెండు రిజర్వాయర్లకు హంద్రీనీవా సుదల స్రవంతి ద్వారా కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు.ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.మా జెండా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు.అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నాడని కొనియాడారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అంతే కాకుండా మరి కొంతమంది ఇంటి సమస్యలను కూడా తీసుకొచ్చారని వీటన్నిటిని త్వరలోనే పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు,రామకృష్ణ, సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి సాలగ్ శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ,తెలుగు మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,మండల యూత్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ చౌదరి, కో క్లస్టర్ ఇంచార్జ్ సాయి కుమార్, ఎస్సీ సెల్ నాయకులు కేసాపురం శంకర,బీసీ సెల్ నాయకులు శివ,యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకిలపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**రామాపురం జన సముద్రం న్యూస్ జూలై1**



రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలంలో చిట్లూరు గ్రామంలోని ఏకిల పల్లెలోనే బూతు నెంబర్ 48 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "సుపరిపాలన తొలి అడుగు "లోని కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, రాయచోటి నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు ఇంటింటికి తిరిగి పింఛన్లు, పక్కా గృహాలు, తల్లికి వందనం, గ్యాస్ సిలిండర్, వారికి అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం జరిగినది, సంవత్సర కాలంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని మాకు సకాలంగా అందుతున్నాయి అని ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు.

# ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిది

- డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 13**



రాయచోటి మున్సిపాలిటీ చలపతి వీధికి చెందిన శంకరపు రెడ్డి శేఖర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ చెన్నై నందు చికిత్స పొంది మరణించి ఉన్నారు వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన 5 లక్షల రూపాయలు చెక్కును వారి తల్లి అయినా శంకరపు రామసుబ్బమ్మ కి అందించడం జరిగింది చెక్కు అందుకున్న కుటుంబ సభ్యులు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..

# బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం సంతోషకరం...

- బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్..

**దామరచర్ల మండలం.జులై 13.(జనసముద్రం న్యూస్):**



తెలంగాణ క్యాబినెట్ బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవడం అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం అమలుకు ఆమోదం తెలపడం మరియు పంచాయతీ రాజ్ చట్ట సవరణ అమలుకు ఆమోదం తెలపడం సంతోషకరమని మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య అన్నారు,ఇట్టి విషయమై బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యతో కలిసి జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు,ఇట్టి సందర్భంగా పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై ముఖ్యమంత్రితో చర్చించామని బీసీల హక్కుల సాధన కోసం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై కూడా ఇట్టి సమావేశంలో ప్రస్తావించినట్లు తెలిపారు,అదేవిధంగా బీసీల హక్కుల రిజర్వేషన్లకు తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రిజర్వేషన్ల సాధన పితామహుడు ఆర్ కృష్ణయ్య తదుపరి తరాలకు ఆదర్శంగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.

# ధర్మవరంలో రెండో రోజు పాదయాత్ర చేపట్టిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

- ప్రజలే నా బలం వారి అడుగుల వెంట నా అడుగులు!
- ఇంటింటికీ నడిచే పాలన నేనే వస్తా,వింటా,పరిష్కరిస్తా!
- ఇంటికి దీపం,చేతికి పని ప్రతి కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం.
- సంక్షేమాన్ని నిలబెట్టే పాలన రాజకీయ భేదాలకు అతీతంగా సేవే మా మార్గం.
- వైద్యం,విద్య,ఉద్యోగం ప్రతి ఒక్కరికి చేరాలన్నదే మా ఆరాటం!.
- మంత్రి సత్యకుమార్ యాదవ్.

**ధర్మవరం,జన సముద్రం న్యూస్,జూలై 13 :-**

ధర్మవరం పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు చేపట్టిన పాదయాత్ర రెండో రోజు కూడా భారీ ప్రజాభిమానంతో,సమస్యలపై ప్రత్యక్ష స్పందనతో కొనసాగింది.18వ వార్డు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 19వ వార్డు ఇందిరా నగర్,20వ వార్డు పీఆర్టీ వీధి వరకు సాగింది. ప్రజల హృదయాలకు మంత్రి నేరుగా దగ్గరవుతూ,గడప గడపకీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ,అధికారులతో కలసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ప్రజలలో విశ్వాసాన్ని ఇచ్చింది.ఈ పాదయాత్రలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి జకియా ఖానమ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందిరా నగర్ ప్రాంతంలోని ఓ లాండ్రీ దుకాణం వద్ద మంత్రి స్వయంగా ఇస్త్రీ





పెట్టె పట్టుకుని అక్కడి నివాసితుని చొక్కాను ఇస్త్రీ చేసిన దృశ్యం ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.నాకు చిన్నతనంలో నేనే బట్టలు ఉతికి, నేనే ఇస్త్రీ చేసుకునేవాడిని... నేనెక్కడి నుంచి వచ్చానో ఎప్పటికీ మర్చిపోను" అంటూ ఆయన చిరునవ్వుతో చెప్పిన మాటలు ప్రజల మనసులను తాకాయి. ఇది ఆయనలోని వినయం, మానవత్వం, ప్రజలతో అనుసంధానానికి నిదర్శనంగా నిలిచింది.ఈ పాదయాత్రలో భాగంగా పలువురు నివాసితులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు.ఇంటి పట్టా ఉన్నా ఇల్లు లభించకపోవడం, మురికి కాలువల సమస్యలు, సీసీ రోడ్ల అవసరం, జనావాసాల్లో జంగిల్ క్లియరెన్స్,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి వంటి అంశాలపై ప్రజలు వినతులు వినిపించారు.ఇందుకు స్పందనగా మంత్రి త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు.అలాగే టిడికో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్లు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గాంధీనగర్ ప్రాంతంలో రైల్వే లైన్ పక్కనున్న ఇంటి స్థలాలకు రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాన్ని పరిశీలించి తగిన ఆదేశాలు ఇచ్చారు.అదే సమయంలో తల్లికి వందనం వంటి పథకాలు చాలా మందికి అందకుండా ఉన్నాయన్న అంశంపై స్పందిస్తూ,ప్రతి అర్హుడికి సంక్షేమం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాల్లో రాజకీయ వివక్ష ఉండదన్న నమ్మకాన్ని ప్రజల హృదయాల్లో గాఢంగా నాటారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వాటర్ సప్లైలో పనిచేస్తున్న 538 మంది కార్మికులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మూడు నెలలుగా వేతనాలు అందకపోతున్న సమస్యను విన్నవించుకున్నారు. మంత్రి సమస్యను సీరియస్‌గా పరిగణించి వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖలను ఆదేశించారు.ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ,గత ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు దక్కిన విజయాన్ని జూన్ నెలలోనే దీపావళి వచ్చిందన్నట్లుగా పేర్కొన్నారు. అటవిక పాలనకు ముగింపు, ప్రజలకోసం పనిచేసే పాలనకు ఆరంభం అంటూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నాయకత్వం, పవన్ కళ్యాణ్ సహకారం,నరేంద్ర మోదీ,మద్దతుతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను ప్రజలముందు ఉంచారు.15వేల రూపాయల తల్లికి వందనం,పింఛన్ల పునరుద్ధరణ,ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఆరోగ్యంపై హెల్త్ మిషన్,యువత కోసం ఉద్యోగ అవకాశాలు, రైతుల కోసం ప్రోత్సాహకాలు, మహిళా సాధికారత,చేనేతల అభివృద్ధి కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ మరియు ధర్మవరం తరహా పట్టణాల్లో మున్సిపల్ శుభ్రత వంటి అంశాలపై ప్రగతిశీల పాలన కొనసాగుతోందని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే మా లక్ష్యం. పాలన అనేది మినహాయింపులు లేకుండా, ప్రతి ఇంటికి చేరాలి.నేనింకా వింటాను,నడుస్తాను, అందిస్తాను %-% ఎందుకంటే ప్రజలే నా బలం.వారి నమ్మకమే నాకు మార్గదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి జకియా ఖానమ్,టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది,టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర,రూరల్ అధ్యక్షులు చంద్ర,సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామునికి ప్రత్యేక పూజలు

**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ జూలై 13**



రెండో అయోధ్యగా విరాజీలుతున్న ఒంటిమిట్ట రామాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు టి టి డి అధికారులు నిర్వహించారు వాడు స్వామి వారికి పట్టు వస్త్రాలు గజమాలను అలంకరించారు ఆలయం చుట్టూ మంగళ వాయిద్యాలతో ప్రదక్షిణలు నిర్వహించారు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు వీణా రాఘవాచారి మనోజ్ కుమార్ టిడిటి అధికారులు పాల్గొన్నారు

# కోనంపేటలో సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు లక్కిరెడ్డిపల్లి క్లస్టర్ కన్వీనర్ యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో కోనంపేట గ్రామంలో బూతు నెంబర్:08లో బూత్ కన్వీనర్ , సర్పంచ్ లక్ష్మీనారాయణ మరియు కో కన్వీనర్ వెంకటనారాయణ తో కలిసి గడపగడపకు .. కూటమి ప్రభుత్వం చేసిన మరియు ముమ్మందు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగినది ప్రతి ఇంటిలో ప్రజలు సానుకూలంగా స్పందించడమే కాకుండా ఈ ప్రభుత్వం చాలా బాగుందని తెలియజేశారు

# 30,31వార్డు లలో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూలై 13, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 30, 31వార్డు లలో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో కలిసి



మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మంజుల అంజి మాజీ టిఎన్ టియుసి అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్ ,క్లస్టర్ ఇంఛార్జ్, క్లస్టర్ ఇంఛార్జ్ - కో యూనిట్ ఇంఛార్జ్, యూనిట్ ఇంఛార్జ్-కో,బూత్ ఇంఛార్జ్, బూత్ ఇంఛార్జ్ - కో ,టీడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ఆయా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.



## చింతలపూడి మండలం పంతంగల గూడెం గ్రామము లో అధికారులు మరియు వారి సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా దారవతు శిరీషా కు సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 13**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు . కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం పంతంగల గూడెం గ్రామము లో చింతలపూడి అధికారులు మరియు వారి సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా దారవతు శిరీషా కు సంబంధించిన (50) లీటర్ల



పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , ఆ మహిళ వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆమె పై కేసు నమోదు చేయడమైనది , మరియు ఆ మహిళ కు బెల్లం సరఫరా చేసిన వ్యక్తి హాసవతు లక్ష్మీ కుమారి వద్ద నుండి (5) లీటర్ల నాటు సారాయి మరియు (5) కెజీల బెల్లం ను స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది! అలాగే మద్యం చెడు ప్రభావాలు నుండి విముక్తి కొరకు సెంటర్ గూర్చి కేర్ కమిటీ అవేర్నెస్ కార్యక్రమం ద్వారా చింతలపూడి బస్టాండ్ లో ప్రజలందరికీ అవగాహన నిర్వహించడమైనది! అలాగే ఈ రోజు లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో కల్లు సొసైటీ లోని కల్లు దుకాణము ల నుండి రసాయన పరీక్ష పంపు నిమిత్తం మొత్తం నాలుగు కల్లు శాంపిల్స్ లను తీయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

## 7వ రోజు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

**కదిరి,జన సముద్రం న్యూస్, జూలై 13:-**



కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని కదిరి మున్సిపల్ 18 వ వార్డు లో నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యులు కంది కుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కె ఎస్ దిల్షాదున్నిసా బహవుద్దీన్,మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలాంబిడి ఇస్మాయిల్,మున్సిపల్ కౌన్సిలర్లు సిఏ ఇస్మాయిల్,మహబూబ్ బాషా,ఉట్టి ఓం ప్రకాష్, బండారు మురళి,సిరి బాబయ్య,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సి ఏ ఫారుక్, ఆలా ఇర్ఫాన్,ఇస్మాయిల్,జీకే జాఫర్ వలి,నజురుల్లా,ప్లే వుడ్ హిదాయతుల్లా,తజుముల్, నూరు పటాన్, బాబ్జాన్,జబ్బర్,మహిళా నాయకులు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అధికారులు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రంన్యూస్: బిక్కవోలు, జులై:13**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంగ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి,మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది ఉదయం నుండి అభిమానుల, కార్యకర్తలు, నాయకులు, గ్రామప్రజలు సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తుండడంతో ఆయన ఇంటి వద్ద పండగ వాతావరణంనెలకొంది. జిల్లా కార్యనిర్వహణకార్యదర్శిగా జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ అధికారులతో, నాయకులతోనూ, కార్యకర్తలతోనూ, గ్రామప్రజలతోనూ అతను



మమేకమైన ప్రభుత్వంనుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందేలా,గ్రామం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరి తోటి కలిసిపోతూ,కష్టం అంటూ తన దగ్గరికి వచ్చిన వారికి ఎటువంటి పక్షపాతం లేకుండా సాయంఅందిస్తుంది ముందుకు సాగిపోతున్న సుబ్బారెడ్డి సేవలు కొనియాడదగినవి. అటువంటి నాయకుడి పుట్టినరోజు కావడంతో అభిమానులకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు పండగ రోజుల మారింది ముందుగా అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పుష్పమాలవేసి సత్కరించారు. రాష్ట్ర సర్పంచ్ సంఘ అధ్యక్షుడు పడాల వెంకటరామారెడ్డి శాలువతో సత్కరించారు అనంతరం కార్యకర్తలు నాయకులు అభిమానులు గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేశారు అభిమానుల కోలాహలం, బాణాసంచా కాల్పులు, తీన్మార్ డప్పులతో పుట్టినరోజు సంబరాలు అంబరాన్నంటాయి ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజవర్గ, మండల, గ్రామ,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

- దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూలై 13, కారంపూడి**





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ శనివారం జరిగిన కార్యక్రమానికి కి ఈ వారం దాతలుగా కీర్తిశేషులు పయ్యావుల పేరమ్మ %ఎ/శీ% సుబ్బారావు, వారి కుటుంబ సభ్యులు 150 మందికి సహకరించగా మరో 150 మందికి ఒప్పిచర్ల వాస్తవ్యులు ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి , పెద్ద కొదమ గుండ్ల వాస్తవ్యులు గుండా కోటేశ్వరరావు ధర్మపత్ని విజయలక్ష్మి, కోటా పాపారావు (కరెంట్ ఆఫీస్) ధర్మపత్ని విజయలక్ష్మి సహకరించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, కొల్లిపర వెంకట లక్ష్మీ కుమారి, గుండా మహేశ్వరి, యకల రమాదేవి, సూరే ధనలక్ష్మి ఆతుకూరి అంజలి, ఊటుకూరి వాణి,చింతా రేణుక, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బకాయి పడ్డ ఉపాధి కూలీల డబ్బులు వెంట చెల్లించాలి.

- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.

**జన సముద్రం న్యూస్ తేది జూలై 13**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయితీ . తొరుతోమ్ పాడు గ్రామం లో ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి ఆ గ్రామానికి సందర్శించి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు చిరంజీవి తో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసి నాలుగు నెలలు గడుస్తున్న ఒక్కొక్కరికి ఎనిమిది వారాలు ఉపాధి కూలీల డబ్బులు రాలేదని వాపోయారు ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాధన చిరంజీవి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో



లక్షలాదిమంది ఉపాధి హామీ పథకంలో కార్మికులుగా ఉపాధిహామీ పథకం లో పని చేస్తున్నారు అని అన్నారు పనిచేసిన కూలీలకు చట్టం ప్రకారం 15 రోజుల్లో కూలీలకు డబ్బులు చెల్లించాలి కానీ నెలలు గడుస్తున్న కూలీలకి డబ్బులు సకాలంలోచెల్లించకపోవడం వలన ఉపాధి పనులు చేయటానికి సహనం కోల్పోతుంది అని అన్నారు ఆనాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం తెస్తేనేటి బిజెపి కూటమి ప్రభుత్వం ఆ పథకానికి నీరుగార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు ఉపాధి కూలీలకు రావలసిన బకాయి సొమ్ము వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఉపాధి కూలీలతో ఉద్యమాలు తప్పవని అన్నారు ఉపాధి కూలీలకు ఒకరోజు కూలి 600 రూపాయలు చేయాలని 200 రోజులు పది దినాలు కల్పించాలని పని ప్రదేశంల మెడికల్ కిట్టు టెంటు కూలీలకు గుణప పారలు ఇవ్వాలని అన్నారు ఉపాధి కూలీల సొమ్ము చింతపల్లి మండలం కోటి రూపాయలు పైగా ఉండవచ్చని ఇప్పటికైనా సకాలంలో చెల్లించకపోతే ఉద్యమాలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మజ్జి రాంబాబు. ఉపాధి కూలీలు కొర్ర రాజేంద్ర. గేమెల సన్యాసిరావు. పాంగి భాస్కరరావు. కొర్ర సూరిబాబు. కొర్ర నాగేంద్ర. తదితరులు పాల్గొన్నారు

## తీసుకున్న అప్పులు తీర్చలేక మహిళ అసత్య ఆరోపణలు

**ఇది త ప్పుడు ఆరోపణ వాస్తవం కాదు ఖండించిన మురుకుర్తి అప్పలరాజు**

**జన సముద్రం న్యూస్ తేది జూలై 13**



కొయ్యూరు మండలం, శరభన్నపాలెం గ్రామానికి చెందిన నర్సి రాజేశ్వరి అను మహిళ విదేశాల్లో ఉపాధి కోసం వెళ్ళడానికి తనకున్న అప్పులు తీర్చుకోవడం కోసం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం నా దగ్గర అక్షరాల 7లక్షల ఏభై వేల రూపాయలు అప్పుగా తీసుకుందని మురుకుర్తి అప్పలరాజు అన్నారు. నర్సి రాజేశ్వరి నన్ను లొంగదీసుకోవాలనే దురుద్దేశంతోనే నా దగ్గర తీసుకున్న అప్పు తీర్చలేక అసత్య ఆరోపణలు చేస్తుందని, నన్ను ఉంచుకోమని లేదంటే, సూ సైడ్( ఆత్మ హత్య) చేసుకుంటానని మూడు సార్లు బెదిరింపు లు లేదంటే, చంపించేస్తాని హెచ్చరించిందని అప్పలరాజు అన్నారు. నన్ను ఇబ్బంది పెట్టిన మాదిరిగానే నాగాపురం, కె. డి. పేట గ్రామాలకు చెందిన ఇద్దరు మగవాళ్ళ వారి కుటుంబాల పరువు పోగొట్టిందని అన్నారు. కొయ్యూరు మండలానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు నర్సి రాజేశ్వరి అను మహిళ అప్పలరాజు దగ్గర తీసుకున్న అప్పులు తీర్చలేక అసత్య ఆరోపణలు చేయడాన్ని అప్పలరాజు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమందిని ఆపదలో ఆదుకున్నానని, చివరికి ఆదుకున్నవాళ్ళే ఈరోజు విషం కక్కుతున్న సర్పంలా వ్యవహరిస్తున్నారని అన్నారు.తన వేదన వ్యక్తం చేస్తూ, నమ్మకద్రోహులు ఉంటారు అని ఈ విషయాన్నిబట్టి నాకు రు జువు అయ్యింది.అని అప్పలరాజు బాధ పత్రికా మూలముగా. తెలియ జేస్తూ నా దగ్గర అన్ని రుజువులు ఉన్నాయి అని కూడ తెలియ జేయటం జరిగింది.

## ఎలాంటి ప్రలోభాలకు, అవినీతికి పాల్పడకుండా ఆర్ అండ్ బి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి- బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 13:-**

ఈరోజు బహుజన యువసేన కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరవింద దేవి గారికి బహుజన యువసేన బీవైస్ ఆధ్వర్యంలో మదనపల్లెలో ఆర్ అండ్ బి స్థలాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందని, వాటిపై ఇ. ఇ గారు సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్, సబ్ కలెక్టర్ గారికి, సంబంధిత అధికారులకు ఆర్ అండ్ బి అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు



చేయగా, ఈరోజు ఉదయం స్థానిక ఎమ్మార్వో గారు తిరుపతి, మదనపల్లి రహదారి ఇరువైపులు ఆర్ అండ్ బి స్థలాల్లో ఉన్న అక్రమ కట్టడాలను నిర్మించిన వారే తొలగించాలని, ఒక వారము గడువులోపు వారే తొలగిస్తారని ఎమ్మార్వో గారు చెప్పడం చాలా సంతోషకరమని, అయితే ఆ మాటలు కేవలం ఈరోజుటికే సరిపెట్టుకోకుండా చెప్పిన గడువులోపు తొలగించకపోతే ఎలాంటి అవినీతికి ప్రలోభాలకు లోన్ అవ్వకుండా ఆర్ అండ్ బి, మునిసిపాలిటీ,పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ కట్టడాలను తొలగించాలని పునీత్ కోరారు, ఏదో ఫిర్యాదు వచ్చింది కదా అని వచ్చాం చెప్పాం వెళ్లిపోయాం అనే పద్ధతిలో వ్యవహరించకుండా, బాధ్యతగా వ్యవహరించి వారము రోజులు గడువులో అక్రమ దారులు చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే, వాటిని తొలగించి ఆర్ అండ్ బి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోలేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పునీత్ తెలిపారు, ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు హరీష్, జిలాని, హరికృష్ణ, రెడ్డి శేఖర్, శ్రీనివాసులు, శశి కుమార్, వినయ్, జగదీష్, కార్తీక్, దేవీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, జూలై 13, వెల్దుర్తి మండలం**

కండ్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్ పర్సన్ గా ఎన్నికైన పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బోయిన చిన్న లింగయ్య ను ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు గాను కృషి చేసిన మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి శనివారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోయిన చిన్న లింగయ్య కలిసి పూలబొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న లింగయ్య తో పాటు పలువురు పట్లవీడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల్ని పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూలై 13**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం లో పలు సమస్యలపై నియోజకవర్గ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టీడీపీ యువ నాయకులు జూలకంటి



అక్కిరెడ్డి కూడా పాల్గొన్నారు.

## 63వ బూత్ లో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, జూలై 13, మాచర్ల**



మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పదో వార్డు 63వ బూత్ పరిధిలో “సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ” కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వార్డులోని వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు వేముల మంగమ్మ , పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని 63వ బూత్ ఇంచార్జ్ ఎస్.కె జానీ భాష తెలిపారు.

# పరిసరాల పరిరక్షణకు ముందున్న పిల్లలు కోరుట్లలో ప్లాంటేషన్ ర్యాలీ

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల, మిషన్ ప్లాంటేషన్ - 1 మిలియన్ ట్రీస్ కార్యక్రమం భాగంగా చిల్డ్రెన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్. సి ఐ ఓ. ఆధ్వర్యంలో ఇవాళ కోరుట్లపట్టణంలోఓవైవిధ్యమైనర్యాలీనిర్వహించబడింది. ర్యాలీ ఒరియంటల్ స్కూల్ నుంచి ప్రారంభమై, న్యూ బస్ స్టాండ్ వరకు కొనసాగింది.

పిల్లలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, చెట్లు నాటండి భవిష్యత్ కాపాడండి. అంటూ నినాదాలతో గాలిని హరితవనంగా మార్చేసందేశాన్ని ప్రజలకు




అందించారు

కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల ప్రెసిడెంట్ ఇల్యాస్ అహ్మద్ ఖాన్ మరియు యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ మొహమ్మద్ ముజాహిద్ పాల్గొన్నారు.

మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి, భూమిని రక్షిద్దాం అని ప్రజలకు పిలుపునిచ్చారు.

ర్యాలీ ద్వారా కొనసాగుతున్న జూన్ 25 నుంచి జూలై 25 వరకు సాగనున్న మిషన్ ప్లాంటేషన్ ఉద్యమానికి ప్రజల మద్దతు లభిస్తుందనే ఆశ వ్యక్తం చేశారు.

# బీసీలను మరో సారి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి కొప్పుల

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ

బీసీలకు కాంగ్రెస్ ఘరానా మోసం రాష్ట్రపతికి బిల్లును పంపి. రాష్ట్రంలో ఆర్డినెన్స్ డ్రామా.

42 శాతం కోటా పై ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ నిర్ణయం చట్టపరంగా చెల్లుబాటు కాదని తెలిసీ రేవంత్ సర్కారుదులిపేసుకునేయత్నం..ఆర్డినెన్సేపరిష్కారమైతే , అసెంబ్లీ తీర్మానమెందుకు చేశారు.

బీసీలకు 42శాతం కోటా అమలు చేయడానికి రాజకీయ చిత్తశుద్ధి అవసరం. రిజర్వేషన్ల మొత్తం 50 శాతం మించకుండా సుప్రీంకోర్టు విధించిన పరిమితి ఉన్నది.

దాన్నిదాటితేతమిళనాడు తరహాలో 9.వ షెడ్యూల్‌లో చేర్చి, రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది.

కానీ ఇవేవీ చేయకుండా అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకొన్నది.

కేంద్రంపై ఒత్తిడి తేకుండా. ఆర్డినెన్స్ ఆటకు సిద్ధమైంది. ఆర్డినెన్సే పరిష్కారమని భావించినప్పుడు అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేసినట్టు? రాష్ట్రపతికి ఎందుకు పంపినట్టు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పంచాయతీరాజ్ చట్టం-2018కి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యంగా ఉంది

నిజానికి సొంతంగా ఆర్డినెన్స్ ఇచ్చిన ఒక్క రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు అమలు కాలేదు. చట్టబద్ధత లేని ఆర్డినెన్స్‌లుకోర్టుల్లో నిలబడవని తెలిసినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తుండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి

ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నుంచి తప్పించుకునేందుకే ఈ కొత్త నాటకానికి తెరలేపింది అలాగేరాష్ట్రంలోకొరత.రైతులఅవస్థలు పడుతున్నారు తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించినకేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసింది.

వానకాలం సీజన్‌కు కేంద్రం నుంచి ఇప్పటివరకు 6.6 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉన్నది.

ఇందులో 3.35 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిన కేంద్రం 3.25 లక్షల టన్నులకు కోత







పెట్టింది. అంటే నాలుగు నెలల్లో రావాల్సిన యూరియాలో 50% కోత పెట్టింది.

సమయానికి రాష్ట్రంలో సుమారు 5 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉండాలి. కానీ, 2.76 లక్షల టన్నులు మాత్రమే నిల్వ ఉన్నాయి. అంటే సగం నిల్వలకు కోత పడింది.

ఈవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతోరాష్ట్రంలోయూరియాకొరతవిలయతాండవం చేస్తున్నది.

సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక్కో బస్తాను అన్ని ఖర్చులు కలిపి రైతులకు రూ.266కు విక్రయించాలి కానీ ఒక్కో బస్తాను రూ.350 నుంచి రూ.400 వరకు విక్రయిస్తున్నారు.

కేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. అసలు కొరత ఎందుకు వస్తున్నది. దీనికి పరిష్కారం ఏమిటి. వంటి అంశాలపై లోతైన పరిశీలనచేశారు.ఏప్రిల్,మేలోనేకేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి.. డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు.

యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి.. ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసింది. దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి.

తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ గారు 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారు

పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన బాటలో సర్పంచ్ లుతమ పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటికీ బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు

ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నపాలు, విజ్ఞప్తులు, అప్పుడప్పుడు నిరసనలు వ్యక్తం చేస్తూ వచ్చారు

ఒక్కోగ్రామంలో లక్షల్లోనే పెండింగ్ బిల్లులు ఉన్నాయని, మైనర్ పంచాయతీల్లో కనీసంగా 4 లక్షల నుంచి 6 లక్షల వరకు, మేజర్ పంచాయతీల్లో 30 లక్షల నుంచి 40 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉందని, కొన్ని పెద్ద పంచాయతీల్లో అయితే 60 లక్షలనుంచి70 లక్షలకు మించి బకాయిలు ఉన్నాయి బీఆర్ఎస్ పాలనలో పల్లెలు ప్రగతి పథంలో పరుగులు తీశాయని, కాంగ్రెస్ సర్కారు వచ్చాక పల్లెల్లో ప్రగతి కుంటుపడింది

బీఆర్ఎస్ హయాంలో అనేక గ్రామాలు అవార్డులు సాధించాయని,నేడుఅవార్డుల్లోగ్రామాలువెనుకంజలో ఉండడం బాధాకరం

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతినెలా రూ. 275 కోట్లు, ఏటా రూ.3330 కోట్ల నిధులు ఇచ్చింది

నేడు పల్లెల్లో పారిశుధ్యం లోపించి చెత్త కుప్పలుగా దర్శనమిస్తున్నాయి, మరోవైపు పంచాయతీలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి.

బిఆర్ఎస్ ప్రభుత్వం లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెల్లో మొత్తం రూ. 13,528 కోట్లను ఖర్చు చేశారు.

తెలంగాణ పల్లెలకు 13 జాతీయ అవార్డులు రాష్ట్రపతి చేతులమీదుగా ఆయా స్థానిక సంస్థల ప్రతినిధులు అందుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పారిశుధ్య కార్మికులు ఆరు నెలలుగా జీతాలు లేవు.

గతంలో ప్రభుత్వం లో. ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌ను అందజేశారు.

కానీ దాంట్లో డిజిల్ పోయడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవన్నారు

# సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

- యువత వారు కోరుకునే కుటుంబాలను నిర్మించుకోవడానికి వారికి సాధికారత కల్పించడం
- ప్రపంచ సంతానోత్పత్తి రేట్లు తగ్గుతున్నాయి
- తగ్గుతున్న జనాభా
- మహిళల పునరుత్పత్తి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి - డాక్టర్ లిఖిత

జనసముద్రం న్యూస్ జ్ఞానాపురం,
విశాఖపట్నం,జూలై13

2025 ప్రపంచ జనాభా దినోత్సవం "న్యాయమైన మరియు ఆశాజనకమైన ప్రపంచంలో వారు కోరుకునే కుటుంబాలను సృష్టించడానికి యువతకు సాధికారత కల్పించడం" అనే థీమ్ యువతకు వారి భవిష్యత్తునురూపొందించడానికిహక్కులు, సాధనాలు మరియుఅవకాశాలుఉన్నాయని నిర్ధారించుకోవాలని పిలుపునిస్తుంది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి నేతృత్వంలో విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ జనాభాడైనమిక్స్‌కుసంబంధించినఅంశాలపైఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది.



విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథిగా జ్ఞానపురం వైద్య అధికారి డాక్టర్ లిఖిత మాట్లాడుతూ

జనాభా పరిమాణంలో హెచ్చుతగ్గులు ఒక సాధారణ దృగ్విషయం, కానీ జపాన్ వంటి కొన్ని దేశాలలో ఇది ఆందోళనకరమైనది. భారతదేశం వంటి అధిక జనాభాకలిగిన దేశాలు జనాభాలో లింగ అసమానత మరియుఅసమతుల్యలింగనిష్పత్తినిఎదుర్కొంటున్నాయి. ఈ సంవత్సరం ప్రపంచ జనాభా 8.2 బిలియన్లకు పైగా చేరుకుంది.ఇటీవలి కాలంలో సంతానోత్పత్తి రేట్లు మరియు ఆయుర్దాయం (72.6) అపారమైన మార్పులను చూసింది. ప్రపంచ జనాభా డేటా, తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు, లింగ అసమానత, లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం సమస్యలను సూచిస్తాయి. యువత కెరీర్‌ల వైపు ఎక్కువ దృష్టి పెట్టడం, వివాహం చేసుకోవడానికి మరియు పిల్లలను కనడానికి ఇష్టపడకపోవడం జనాభా మరియు సంతానోత్పత్తి రేట్ల క్షీణతను ప్రభావితం చేస్తున్నాయి. మిలీనియల్ తరం ఆలోచనా విధానం కూడా ఒక కారణమని ఆమె అన్నారు. మెరుగైన వైద్య సౌకర్యాలు, ఆయుర్దాయం పెరుగుదల యువ శ్రామిక శక్తి లేకపోవడాన్ని సవాలు చేస్తూ అనేక దేశాలలో వృద్ధుల జనాభా పేరుకుపోతున్నాయి. యువ తరం యొక్క మానసిక మరియు ప్రవర్తనా సమస్యలను ధ్యానం ద్వారా పరిష్కరించవచ్చని డాక్టర్ అన్నారు.

తరువాత, విద్యార్థులు మరియు అధ్యాపకులు మానవ గొలుసునుఏర్పాటు చేసి జనాభాను స్థిరీకరించడానికి మరియు జనాభా డైనమిక్స్ యొక్క అడ్డంకులను అధిగమించడానికి నినాదాలు చేశారు. ప్రపంచ ప్రయోజనాలకు వారి నిబద్ధతకు ప్రిన్సిపల్ డాక్టర్ షైజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్,విద్యార్థులుమరియుఉపాధ్యాయులనుఅభినందించారు. ఫ్యాకల్టీం డాక్టర్ ఎన్. జ్యోతి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ గౌరీ శంకర్ బోధనేతర సిబ్బంది రాజేష్ మరియు ఉదయ్ హాజరయ్యారు.

# పార్టీ సిద్ధాంతం ప్రకారం జెండా మోసిన వారికే పదవులు
## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జూలై 13

ఆసిఫాబాద్: కాంగ్రెస్ పార్టీ కోసం జెండా పట్టి పని చేసిన వారికి తప్పకుండ గుర్తింపు లభిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి టీపీసీసీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్‌యాదవ్ తో కలిసి సుగుణక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల



ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.



ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రుల పర్యటన





( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

వైద్య సేవ అతి పవిత్రమైనదని.

కార్పొరేట్ దీటుగా సర్కార్ దవాఖాన.

వైద్యులను దేవుడిగా భావించే నమ్మకాన్ని నిలబెట్టాలి

మెడికల్ కళాశాలలకు అన్ని వసతులు కల్పిస్తాం.

గ్రామీణ వైద్యం బలోపేతానికి చర్యలు.

మంత్రులు దామోదర్ రాజనర్సింహా. జూపల్లి కృష్ణారావు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నాగర్ కర్నూల్ జిల్లా లోనీ కల్వకుర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి. డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి. లతో కలిసి మంత్రులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య. కుటుంబ సంక్షేమ శాఖ దామోదర్ రాజనర్సింహా. పర్యాటక, సంస్కృతిక శాఖల జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేశారు.

# స్వామి సీతారామ ఉన్నత పాఠశాలకు నూతన భవనానికి దాతలు.

జనసముద్రం న్యూస్ ,జూలై 13
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన తల్లికి వందనం కార్యక్రమం భాగంగా ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి స్వామి సీతారామ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కాలేజీలో ఉపాధ్యాయులు మరియు లెక్చరర్స్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కూటమి నాయకులు వివిధ పార్టీ అధ్యక్షులు పాల్గొని స్కూలు మరియు కళాశాల అభివృద్ధి కొరకు నిర్ణయంలో భాగంగా మాజీ గుణ్ణంపల్లి సొసైటీ అధ్యక్షులు మాకిరెడ్డి ద్వారా రెడ్డి మైక్ సిస్టం ఏర్పాటు చేస్తాను అని తెలిపారు మాజీ గుణ్ణంపల్లి పంచాయితీ సర్పంచ్ ముల్లంగి లోకానంద రెడ్డి స్కూలు మరియు కళాశాల నూతన భవనానికి కిటికీలు మరియు డోర్లకు తలుపులు చేయిస్తానని తెలిపారు ఇటీవల నూతనముగా



ఎన్నుకోబడిన గుణ్ణంపల్లి పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చాట్రాది శ్రీనివాసరావు నూతన భవనానికి కింద ఫ్లోరింగ్ చేయిస్తానుతెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాతలు స్కూల్ అభివృద్ధి చేయుటకు నిశ్చయించుకున్నారు ఈ కార్యక్రమంలో మద్దాల పెద్దిరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గోపాలపురం ఎమ్మెల్యే.



జనసముద్రం న్యూస్ జూలై 13
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన పెచ్చేటి వీరాంజనేయులు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడతు విజయవాడ క్యాపిటల్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కిడ్నీ మార్పిడి చెయ్యాలి అని వైద్యులు తెలిపారు కానీ వైద్యం చేయించుకునే అంత స్తోమత లేదని స్థానిక నాయకులు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలియజేశారు తెలిసిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 3,50,000/- ఎల్ ఓ సి శాంక్షన్ చేపించారు సంబంధిత పత్రాలను శనివారం నాడు బాధితుడు హాస్పిటల్ సిబ్బందికి నాయకుల ద్వారా పత్రాలను అందజేశారు దీని ద్వారా వారి కుటుంబ సభ్యులు కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడటంతో కిడ్నీ మార్పిడి చేయడానికి హాస్పిటల్ సిబ్బంది ఏర్పాటు చేశారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మూడున్నర లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మద్దిపాటివెంకటరాజు రామన్నగూడెం గ్రామ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ పార్టీ నాయకులు మద్రాస్ రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ, బీసీ నాయకులు బుట్టాయిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేత గౌరీశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటుతాం- పర్యావరణాన్ని కాపాడుతాం





జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 13,

వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమం లో మహిళ యోగా టీం ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. శనివారం యోగ చేసిన అనంతరం మహిళా యోగ టీం సభ్యులు అందరూ స్వామి వివేకానంద సేవాశ్రమంలో మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద సేవాశ్రమంలో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు పురుషులకు ఉచిత యోగ మరియు సాయంత్రం 5:30 నుండి 6:30 వరకు మహిళలకుఉచితయోగకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని యోగాతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు గ్రీన్ మాచర్ల లక్ష్యంగా స్వామి వివేకానంద సేవాశ్రమంలో మొక్కలను నాటి మంచి ఆక్సిజన్ ను ,పచ్చదనాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మహిళ యోగా టీం సభ్యులు మాట్లాడుతూ మేము ప్రతిరోజు సాయంత్రం 5:30 ని.ల నుండి 6:30ని.ల వరకు మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత యోగ నేర్చుకుంటున్నామని యోగా అనంతరం ఆ మొక్కలకు నీరు పోసి, ఎరువు వేసి వాటిని సంరక్షించుకుంటామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. కావున ప్రతి ఒక్కరూ ఈ యోగా కార్యక్రమాల్లో పాల్గొనిమొక్కలనునాటిపర్యావరణాన్నిపరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా యోగ టీం సభ్యులు, స్వామి వివేకానంద సేవాశ్రమంలోని వృద్ధులు, చిన్నారులు పాల్గొన్నారు.

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## స్మార్ట్ మీటర్ల విద్యుత్ భారాలు, ట్రూ ఆఫ్ చార్జీలు వ్యతిరేకించండి..


## సిపిఎం జిల్లా విస్తృత సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 13**

ప్రజల పై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల, ట్రూ ఆఫ్ చార్జీల పేరు తో ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాన్నిప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీ. రవికుమార్ అధ్యక్షతన జరిగినజిల్లావిస్తృతసమావేశంలోఆయనమాట్లాడుతూప్రజల మీద ప్రభుత్వం 24-25 సంవత్సరం నకు

మోపుతున్న విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం 842 కోట్ల రూపాయలను ఉపసంహరించుకోవాలని, వచ్చిన సంవత్సరంలోపల 15485 కోట్ల అదనపు భారం మోపిందని వసూలు చేసిన 2873 కోట్ల రూపాయల్ని ప్రజలకి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. యూనిట్ కి నలభై పైసలు వసూలు చేస్తున్న విధానాన్ని ఆగస్టు నుండి నిలిపివేయాలని, విద్యుత్ చార్జీలుపెంచభోమనితగ్గిస్తామన్నహామీనినిలబెట్టుకోవాలని తెలిపారు. విద్యుత్ 2022 సవరణ చట్టం లో భాగంగానే విద్యుత్ రంగం ప్రైవేటీకరించి ,కార్పొరేట్ల జేబుల నిపండానికి కృషి చేస్తున్నదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు స్మార్ట్ మీటర్ల పగల్గొట్టండి అని పిలుపునిచ్చిన లోకేష్ వేగంగా స్మార్ట్ మీటర్ల అమలు చేయడం ప్రజానీనికి చేస్తున్న అతి పెద్ద ద్రోహం గా




పరిగనించాలని రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ప్రజలకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు,పార్టీ లు పోరాటాలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే రెండు వారాల్లో జిల్లా లో 15 మండలాలు 22 వార్డులు, 8 గ్రామాల్లో విద్యుత్ చార్జీలు పెంపు వ్యతిరేక కార్యక్రమాలను సచివాలయాల నుండి కలెక్టరేట్ వరకు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రచార, ఆందోళన కార్యక్రమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ. రామాంజులు డి. వెంకట్రామయ్య శాఖా కార్యదర్శులు మాధవయ్య వెంకటాచలపతి, భాగ్యలక్ష్మి, లక్ష్మిదేవి భాగ్యమ్మ సభ్యులు ఈశ్వరయ్య శివరాం ప్రసాద్, శ్రీరాములు, గౌరి , తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 13**


శనివారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## రోప్ లైన్ కాలనీ 8వ వార్డులో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి (బుల్లి రెడ్డి), వంకాయలపాటి రాజీవ్ కుమార్

## సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా చంద్రన్న పాలన





**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 13 :**

ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను కూటమి నాయకులు పంపిణీ చేశారు.

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంతో ఉన్నారని బుల్లిరెడ్డి అన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలుఅందుతున్నాయాలేదాఅనిఅడిగితెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు వివరించేలాసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు రూపొందించటం జరిగిందన్నారు. ఎన్డీయే కూటమి ఏడాది పాలనలో ఇంటింటికి సంక్షేమం అభివృద్ధి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందటంతో పాటు ,అభివృద్ధికార్యక్రమాలుశరవేగంగాజరుగుతున్నాయన్నారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఒకేసారి అమలు చేయగలిగిన ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అంటూ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని అన్నారు.

ఎలాంటి రాజకీయ జోక్యం, పైరవీలు, షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు 5రూ.లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో పాటు, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి 15,000రూ.లు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, అలాగే పీ4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్ళాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి (బుల్ రెడ్డి), వంకాయలపాటి రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారం తో మరియు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముందుచూపుతో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని వెల్లడించారు. రాజకీయం అంటే అధికారం చెలాయించడం కాదు. ప్రజలిచ్చిన అధికారాన్ని దేశ, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి వినియోగించడం అని తెలిసిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి ( బుల్లిరెడ్డి),62వ బూత్ ఇంచార్జి వంకాయలపాటి రాజీవ్ కుమార్, 86వ బూత్ ఇంచార్జ్ గెల్లెపోగు మరియాదాస్, కంచర్ల నాగార్జున, తుళ్లూరి శ్రీకాంత్, బిట్టు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ వంశీ చందర్ రెడ్డి కి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అభినందనలు



**జనసముద్రం న్యూస్ జూలై 12 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

బ్రాహ్మణ శ్రేయోభిలాషిఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ఇంచార్జ్ గా నియమితులైన శ్రీవంశీ చందర్ రెడ్డి గారి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల.రవికుమార్ శర్మ తెలిపారు.

శ్రీ వంశీ చందర్ రెడ్డి నేత్రుత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని రవికుమార్ శర్మ తెలిపారు.

## కార్మికుల కర్షకుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది - ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి

**దర్శి జులై 13 జనసముద్రం :**

విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి, షేక్ సైదా, కిరణ్ కుమార్ రెడ్డి, విజయవాడ నగర అధ్యక్షులు నరహరి శెట్టి నరసింహారావు, బొడ్డు సతీష్, అయ్యప్ప తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని కేకేసి విభాగం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది అని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల కార్మికులకు, కర్షకులకు అండగా నిలుస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మేలును ప్రతి ఒక్కరికి కేకేసి ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్న అన్ని కమిటీలను వీలయినంత త్వరగా పూర్తి చేయాలన్నారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం







సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్మికులకు కష్టానికి తగ్గ జీతాలను ఇవ్వకుండా కార్పొరేట్ శక్తుల తొత్తులుగా మారాయి అన్నారు. సమస్య ఎక్కడున్నా కార్మికులకు కర్షకులకు కేకేసి ద్వారాఅండగానిలుస్తూవారిసమస్యలఉద్యమించాలన్నారు. అదేవిధంగా షేక్ సైదా మాట్లాడుతూ కేకేసి అనగా కార్మికులకు, కర్షకులు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్. ప్రభుత్వం ద్వారా పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చేలా ఉద్యమిస్తూ కార్మికుల్లో, కర్షకుల్లో ఒక భరోసా నింపే దిశగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కేకేసి విభాగంలో ఇటీవల నూతనంగా నియామకైనా కమిటీలతో చర్చించారు వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గ్రామ మండల నియోజకవర్గ జిల్లాల రాష్ట్రస్థాయిలో కమిటీలను వేలనంత త్వరగా పూర్తిచేసి కేకేసి విభాగం కేకేసి ద్వారా కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ కేంద్రంలో ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా షర్మిలమ్మ ను ముఖ్యమంత్రిగా చేసుకునేలా ప్రతి ఒక్కరూ కష్టపడి వారి బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్యే, యం.పి.లుగా మంచి అవకాశాలను అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు యం.యం.డి.ఇమామ్, ప్రభాకర్ జిల్లా చైర్మన్లు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, సోషల్ మీడియా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు హామీలకు లేదు ష్యురిటీ..మోసాలే గ్యారెంటీ...

- **ఎన్నికల హామీల అమలు లో కూటమి ప్రభుత్వం విఫలం..**
- **ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో...**
- **ఘనంగా జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం....**


**గాలివీడు జనసముద్రం న్యూస్ జూలై 13**

గాలివీడు మండలంలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం మండల,గ్రామ నాయకులతో కలసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

చంద్రబాబు హామీలకు ష్యురిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులోమండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...**

అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్పేదలకోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన





వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే

ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పధ్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసిమండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు.గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి గాలివీడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు QR కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ QR కోడ్ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

**జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలు, నాయకుల కు పెద్దపీట...**

జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలకు, నాయకులకు పెద్దపీట వేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని,వారి కష్ట నష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీవారుఇబ్బందిపడితేమనమందరంఏకమవుదామన్నారు. మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి,జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నాయకులుమూకార్యకర్తలకుతోడుగావుంటామన్నారు.

**రాబోయే ఎన్నికలలో ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరెపలాడాలి...**

రాబోయే ఏ ఎన్నికలలో నైనా ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలన్నారు. పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు.

చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు... మోసపు పాలన: మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి

చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు...మోసపు పాలన అని మాజీ ఎంఎల్ఏ, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు.తల్లికి వందనం కూడా వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే ,నిరసనలతోనే చంద్రబాబు అమలు చేశారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదంటూనే యోగా కార్యక్రమానికి రూ 300 కోట్లు, రూ 250 కోట్లతో హెలికాప్టర్ కొన్నారని ఆయన దుయ్యబట్టారు. మంత్రి నారాలోకేశ్అవినీతి పెరిగిపోతోందని, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు.

**అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి: జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం**

రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేస్తున్నారన్నారు. మాతండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో రాయచోటిమార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలో చంద్రబాబు సమక్షంలోనే వైఎస్ఆర్ కుటుంబంతో తమకు సన్నిహిత సంబంధం ఉంది..వాళ్ళను ఎప్పుడూవిమర్శించననిచెప్పారనిఆయనగుర్తుచేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు సంపద సృష్టిస్తారని చెప్పారని,అది ప్రజల కోసం కాదు..వారి కుటుంబసభ్యులకోసంసంపదసృష్టించుకుంటున్నారన్నారు. కూటమి నేతలు ప్రజల నుంచిసొమ్మును దోచుకుంటుండడం వల్లే ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.

సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంతవరకూ జై జగన్ నినాదాలతో సభ హోరెత్తింది

గాలివీడు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈసమావేశానికినాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు

## బిజినాపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**జన సముద్రం న్యూస్ బిజినాపల్లి మండలం జూలై 13**

శ్రీమతి సుమతి మేడం ప్రిన్సిపాల్ అధ్యక్షతన తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శంకర్, వైస్ చైర్మన్ విజయకాంత్, ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమతి , విద్యార్థుల చదువు కోసం ఉపాధ్యాయులు ఎంతో గాను కృషి చేస్తున్నారు . రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని సదుపాయాలు విద్యార్థులకు అందిస్తున్నాము అలాగే మీ వంతుగా మీ యొక్క కుమారునికి మీరు కూడా ప్రోత్సహిస్తూ మీ కుమారుని పాఠశాలలో ఎప్పుడూ ఉండే విధంగా చూడాలని ప్రిన్సిపాల్ చెప్పడం జరిగింది. పేరెంట్స్ కమిటీ చైర్మన్ శంకర్




ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పుతూ సమయానికి భోజనం అందిస్తూ వాళ్ల పర్యవేక్షణలో పిల్లలుచాలామంచిగాఉన్నారు.

అని చెప్పడం జరిగిందిఈసమావేశంలోవిద్యార్థులు తల్లిదండ్రులుఉపాధ్యాయులుఅందర్నీఅభినందించారు.చాలామంచిగావిద్యాబుద్ధులునేర్పుతున్నారు. మాకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకుఆకార్షితులై.కాంగ్రెస్ బిఆర్ ఎస్ నుంచి పలువురు చేరిక

**జనసముద్రం న్యూస్ జులై 13 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ మండలం ఉమ్మడి కొండ భీమనపల్లి గ్రామపంచాయతిలోకాంగ్రెస్,బిఆర్ఎస్.పార్టీలనుండి 70మంది కార్యకర్తలుబీజేపీ దేవరకొండ మండల అధ్యక్షుల నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగినది.పార్టీలో చేరినవారిలో హన్మంతు, దేవుజి, సేవాలాల్, రమేష్, పాండు, సాయి, చిన్న విజయ్, జ్యోతి, లలిత, అరుణ, శివా, మల్లేష్, శ్రీను, హరి, నరేష్, బద్దు, మోతిలాల్, తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ పార్టీలో చేరినవారికి పార్టీ కండువా కప్పి సాధారంగా అవ్వహానించారు మరియు వారు మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్రము లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకి పుంజుకుంటుదని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటిఇంటికి చేరావేయాలని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని ప్రతి గ్రామా పంచాయతీ లో కాషాయపు జండా ఎగారావేయాలని కోరారు ఈ కార్యక్రమంలోబీజేపీఎస్సి.మోర్చా రాష్ట్ర ఉపాధక్షులు అంకూరి నర్సింహా, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నేనావత్ వినోద్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమోని రాములు, నల్గొండ జిల్లా బీజేపీ ఉపాధక్షులు వనం నరేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా ఎస్ టి. మోర్చా ప్రధాన కార్యదర్శి... నేనావత్ అంజి నాయక్, గుండాల అంజయ్య, జల్ద భాస్కర్, రెడ్డి శంకర్, వడ్త్యా బిక్షపతి జాదవ్, దేవరకొండ మండల బీజేపీ ఉపాధక్షులు వడ్త్యా రవీందర్, కొర్ర లచ్చిరాం నాయక్,నేనావత్ జైరాం నాయక్, శంకర్ నాయక్, పాత్లావత్ సిద్దు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా

**జనసముద్రం న్యూస్ జూలై 13 నల్గొండ జిల్లా. దేవరకొండ**

బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నంచేయలేదు.గతంలో.బీహార్,రాజస్థాన్,కేరళ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు.

ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు

దేవరకొండలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ స్థానిక ఎన్నికలనువాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామాఅనిబిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగినవిలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు. ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని



అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.

గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు.తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏంసాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీలో చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్ధన్ రావు,నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి,సత్యనారాయణ,కడారి సైదులు,గోసుల శివ,కర్నాటి రవి,శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణమైనంపల్లి ప్రవీణ్,శ్రీశైలం,వడ్త్యగణేష్,నార్య నాయక్,తదితరులు ఉన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతున్న డైరీ టెచ్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

**జనసముద్రం న్యూస్ జూలై 13 నల్గొండ జిల్లా**

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారి జ్యోతిర్మయి ఆదేశాలతో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, శివారెడ్డి బృందం ఐస్ ఫ్యాక్టరీ లో ఆకస్మిక తనిఖీలు నల్లగొండ రాఖీల్స్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో నిర్వహిస్తున్న ఐస్ క్రీం ఫ్యాక్టరీ లో నిబంధనలకువిరుద్ధంగానిర్వహణమ్యానుఫ్యాక్చరింగ్ తేదీలు లేకుండా మరియు రసాయనాలు, సింథటిక్ ఆహారపు రంగు కలిపి ఐస్క్రీమ్ తయారుచేస్తున్నట్లు గుర్తించినఅధికారులుఅపరిశుభ్రమైనవాతావరణంలో వీటిని తయారుచేస్తున్న యాజమాన్యానికి ఫ్యాక్టరీ సీజ్ చేసి నోటీసులు జారిదాదాపు 3 లక్షల విలువ చేసే ఐస్ క్రీమ్ ఇతర సామాగ్రిలు స్వాధీన



పరుచుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు.

ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగించే ఎటువంటి కల్తి మరియు రసాయనాల వాడకాలు చేయడం నిషేధమని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి హెచ్చరిక జారీ హర్షం వ్యక్తపరుస్తున్న ఫుడ్ ప్రేమికులు.ఇలాంటి రసాయనాలు వాడిన ఐస్ క్రీమ్‌లను తినడం వల్ల గొంతు,అజీర్తిసమస్యలు తలెత్తుతాయని, ప్రాణాంతక హాని జరుగుతుందని చెబుతున్న వైద్యులు రసాయనాలు కలిపిన ఐస్ క్రీమ్లు తినేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సలహాలు ఐస్ ఫ్యాక్టరీ సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన నలగొండ పట్టణ ప్రజలు అదే విధంగా సీజ్ చేసిన ఐస్ క్రీమ్ డబ్బాలను వెంటనే ప్రజల సమక్షంలో స్థానిక డంపింగ్ యార్డ్ లో ఖననంచేయాలనిపలువురుప్రజా సంఘాల డిమాండ్

# భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామికి విదియ అభిషేక పూజలు

**(జన సముద్రం న్యూస్) బిజినపల్లి మండలం:**

పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు శ్రీ విశ్వవసు సంవత్సరం ఆషాడ మాసం కృష్ణ పక్షం శనివారం విదియనాడు బిజినేపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామి భక్తులచే తిలతేల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్ట మాత సమేత శనీశ్వర స్వామికి శనివారంతిథి నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమంతం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు. ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన





ఆరాధించిన విశేష పలితం ఉంటుందని అన్నారు. ఇక్కడ గోనబుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు జమ్మి చెట్టుకు 19 ప్రదక్షిణలు వేదమంత్ర చరణల మధ్య చేశారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చన పూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచె రాజేష్ ప్రభాకర చారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులుగవ్వమఠంశాంతికుమార్,ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డిభక్తులు,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాపు లో భారీ దొంగతనం.

# కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 జులై**

తేదీ: 12- 7 - 2025 రోజున ఫిర్యాది భోగి వంశీకృష్ణ తండ్రి: బిక్షపతి గ్రామం: మద్రిపల్లిగూడెం మండలం: కమలాపూర్ జిల్లా: హనుమకొండ అను అతడు జమ్మికుంట లోని ధనాల కొండయ్య కాంప్లెక్స్ నందు కళ్యాణ్ జ్యువెలరీ షాపు నడుపుకుంటూ జీవిస్తున్నాడు. తేదీ: 11- 7- 2025 రోజున సాయంత్రం అందాద 07:30 గంటలకు తన షాప్ ని క్లోజ్ చేసి ఇంటికి వెళ్లినాడు. మరుసటి రోజు తేదీ: 12- 7- 2025 రోజున ఉదయం ఆరు గంటలకు తన షాపు పక్కన వ్యక్తి అయిన కిరణ్ అను అతడు తనకి ఫోన్ చేసి షాపు యొక్క షట్టర్ పగలగొట్టి ఉందని తెలుపగా ఫిర్యాదు మరియు తన నాన్న కలిసి అక్కడికి వెళ్లి చూడగా షాప్ యొక్క సెటర్ పగలగొట్టి ఉండి షాపులోని రెండు తులాల బంగారం మరియు రెండు కిలోల వెండి వస్తువులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినారని తెలుపగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ.రామకృష్ణ తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సీజన్ వ్యాధుల పట్ల అవగాహన





- చిన్నపిల్లలకు టీకాల కార్యక్రమం
- తనికి చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య
- పల్లె దావఖన వైద్యులు డాక్టర్ సౌమ్య

**జనసముద్రం న్యూస్ జులై 13,ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రం పీహెచ్ సి లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రతి శనివారం చిన్నపిల్లలకు, అవుట్ రీచ్ ఇమునైజేషన్ సెషన్ నిర్వహించడం లో భాగంగా ఈ రోజు శనివారం హన్మకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య ఎల్కతుర్తి పీహెచ్ సి లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు అయిన సూరారం,ఎల్కతుర్తి, ఇందిరానగర్, వల్బాపూర్ గ్రామాలలో జరుగుతున్న టీకాల కార్యక్రమంను తనికి చేయడం జరిగింది, ఈ రెండు చోట్ల మొత్తం 6గురి పిల్లలకి, 8 డోసుల టీకాలు ఇచ్చినట్లు ఏఎన్ఎం లనుఅడుగగా చెప్పారు. తర్వాత కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు ఇంటింటా తిరుగుతూ అవగాహన కల్పించాలని, ఇంటింటి సర్వే చేస్తున్న సమయంలో ఎవ్వరికైనా జ్వరం లక్షణాలు ఉన్నట్లు తెలిస్తే అక్కడే మలేరియా, ఆర్టిడి టెస్ట్ చేసి, జ్వరం మాత్రలు ఇచ్చి మిగితా పరీక్షలకు పీహెచ్సికి రావాలని సూచించారు.అలాగే గ్రామంలో తిరుగుతూ ప్రజలకు డిఎం హెచ్ఓ సీసనల్ వ్యాధుల గురించి అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తో పాటు సూరారం పల్లె దావఖన వైద్యులు డాక్టర్ సౌమ్య, సూపర్వైజర్ రామ్ చందర్, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్స్ కార్యకర్తలు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు హర్షనీయం

- కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్న కూన గోవర్ధన్...
- దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా ని

**కోరుట్ల నియోజకవర్గం,**
**(జూలై.13)(జనసముద్రం న్యూస్ ):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లుహర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు.

సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి



డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్, తోగిటి నాగరాజు,ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్, బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంసాదత నిర్మాణం





**కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశాలు.**
**కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు పదవులు..**
**కాంగ్రస్ కార్యకర్త సమీక్ష 10 దరఖాస్తులు స్వీకరణ...**

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

కాంగ్రెస్ పార్టీ సంసాదత నిర్మాణం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా మూడు రోజులు సమావేశాలకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ,చేనేతపరిశ్రమలుశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, సిడబ్ల్యూసి నెంబర్ చల్ల వంశీ చంద్రారెడ్డికి గారితో భద్రాచలం, అశ్వరావుపేట, జై బాబు జై భీమ్ జై సబిదాం కోఆర్డినేటర్, కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ కొత్తగూడెం భద్రాచలం జిల్లా డిసిసి అధ్యక్షులు పోడం వీరయ్య భద్రాచలం కొత్తగూడెం జిల్లాకు సంబంధించి పట్టణ మండల బ్లాక్ జిల్లా కార్యవర్గం, ప్రభుత్వ నామినేటెడ్ పదవులకుసంబంధించిజిల్లాఅధ్యక్షుడుస్థానికఎమ్మెల్యేలు జిల్లా మంత్రివర్యులు సమక్షంలో ఉమ్మడిజిల్లాఇన్చార్జిచల్ల వంశీ చంద్రారెడ్డికి దరఖాస్తులకు సంబంధించిపూర్తి వివరాలను తెలియజేస్తున్న కొత్తగూడెం భద్రాచలం జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ తెలిపారు.

# శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రవీణ దంపతులు .





**జనసముద్రం న్యూస్ జూలై 13**
**బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

పాల్వంచ మండలం చింతల(మంఠ) గోవర్ధనగిరి కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భద్రాచలం ఎమ్మెల్యేడాక్టర్తెల్లంవెంకట్రావుసతీమణిప్రవీణదంపతులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజలో లోక కళ్యాణార్థం ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు శ్రీ మచ్చా. శ్రీనివాస్ మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**జూలై 13 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).**

చింతపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో శనివారంరోజు బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు నల్ల ప్రసాద్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకిపండ్ల,మరియు గుడ్లు బ్రెడ్అందించడం జరిగింది అనంతరం వృద్ధుల మధ్య లోనే జన్మదిన వేడుకలను జరుపుకోవడం కేక్ కటింగ్ చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గార్లపాటి మహేష్ ,నల్ల.సాయికిరణ్, సైదులు, గౌతమ్, అజయ్,సన్నీ , నాని,శివ పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్ రిమాండ్ కి తరలింపు

## మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించిన ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనరసింహ రెడ్డి



**జగిత్యాల జిల్లా జులై 13,జన సముద్రం న్యూస్:**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం ధోనూర్ గ్రామానికి చెందిన గొల్లెన రవి మరియు గొల్లెన నాగరాజులయొక్కకుటుంబాలుగతకొన్నిసంవత్సరాలు నుండి పక్క పక్కన నివసిస్తున్నాయి. ఈ రెండు కుటుంబాల మధ్య ఇంటి స్థలం గెట్టు విషయంలో గొడవలు జరుగుతుండేవి. అయితే ఈమధ్య మృతుడు గోల్లెన రవి కొత్త ఇంటి ఇంటి నిర్మాణం చేపట్టినాడు ఇందుకై పిల్లర్లు కూడా వేశాడు.
అయితే గొల్లెన నాగరాజు,గొల్లెన రవి చేపడుతున్న ఇల్లు నిర్మాణం తప్పుగా కడుతున్నారని ఖని బండను వదిలిపెట్టికట్టాలనిరెండుమూడుసార్లుహెచ్చరించాడు .అయితే గొల్లెన రవి చెప్పిన వినకుండా ఇంకా ఇంటి నిర్మాణం కొనసాగిస్తున్నాడని మనసులో పెట్టుకొని, తేదీ 10-7-2025 రోజున రాత్రి 8:30 ప్రాంతంలో గొల్లిన రవి,అతని భార్య లక్ష్మి మరియు అతని కొడుకు విష్ణు లు ఇంటి నిర్మాణం కోసం మాట్లాడుకుంటున్న సమయంలో ఇంటి పక్కనే ఉన్న గొల్లెన నాగరాజు, అతని తల్లి అమ్మక్క,తండ్రి బక్కయ్య మాటలు విని ఎలాగైనా గోల్లెన రవిని చంపితే కానీ ఇట్టి సమస్యకి పరిష్కారం దొరకదు అని గొల్లెన రవిని చంపాలని తన ఇంట్లో నుంచి కత్తి తీస్కొని కోపంతో గొల్లెన రవి ఇంటికి వెళ్లి మధ్యలో కల్పించుకొని ఇంటి సరిహద్దు గొడవ ఉండగా మీరు ఎట్లా ఇంటి సరిహద్దు పక్క నుంచి పిల్లర్ గుంతలు తవ్వినారు అని వారితో గొడవపడి దాడికి దిగి తనతో తెచ్చుకున్న కత్తితో గొల్లెన రవిని కడుపులో పొడిచి మరియు గొల్లెన నాగరాజు కొడుకు విష్ణుని కత్తితో దాడి చేయగా అతడి చేయికి కోసుకు పోయింది.చికిత్స కోసం గొల్లెన రవిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయడని వైద్యులు తెలిపారు.దర్యాప్తులో భాగంగాఈరోజు నిందితులు గొల్లెన నాగరాజు, గొల్లెన అమ్మక్క, గొల్లెన బక్కయ్యలను అదుపులోకి తీసుకొని వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనపరచుకొని నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇట్టి మీడియా సమావేశంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్,ఎస్సై2 రవికుమార్,పోలీస్ సిబ్బంది పులి రవి,రామస్వామి,రమేష్, రమేష్ నాయక్,రణధీర్,ఆరిఫ్, వెంకటయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఎస్ పి పార్టీ నూతన జిల్లా కార్యాలయం ప్రారంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.13)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅధితులుగా సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు విచ్చేసి ముందుగా భువనగిరి పట్టణంలో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలిపి పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభం చేశారు.విశిష్ట అతిథులుగా జోనల్ కో-ఆర్డినేటర్ కొంగరి బాలరాజ్,యాదాద్రి జిల్లా ఇన్చార్జి గంధమల్ల లింగస్వామి హాజరైనారు.జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఈ సి మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సెంట్రల్ స్టేట్ కో-ఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద రావు మాట్లాడుతూ
ప్రభుత్వ యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టి భువనగిరి పట్టణంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి రోడ్డు సెంటర్లో ఏర్పాటు చేయాలని,



అదేవిధంగా 90% ఉన్న బహుజన సమాజం ఆగ్రకుల పార్టీలలో కీలుబొమ్మలాగా తమ ఓట్లను ఆగ్రకుల పార్టీలకు వేసి బిచ్చమడుకోవడమేంది అని,ప్రతి రోజు బి ఎస్ పి నాయకులు గ్రామ గ్రామాన పూలే,అంబేద్కర్ ఆలోచన విధానంతో కాన్సిరాం పని విధానాన్ని తీసుకుపోవాలి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని,ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాజ్యాంగా రక్షకులు ఎవరైనా ఉన్నారంటే అది ఒక బహుజన సమాజ్ కార్యకర్తలేనని పార్టీ బలోపేతం కోసం దశ దిశ నిర్దేశాన్ని వివరించారు.జిల్లా అధ్యక్షుడు బాసాని మహేందర్ నూతనంగా జిల్లా కార్యదర్శిగా మందుల నాగరాజుని,ఆలేరు అసెంబ్లీ ఇన్చార్జిగా గద్దం వీరస్వామిని నియమించారు.సెంట్రల్ -స్టేట్ కో-ఆర్డినేటర్ చేతుల మీదగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరబోయినపాండు,జిల్లాకోశాధికారిసల్లబిక్షపతి,జిల్లా ఈసీ మెంబర్ వడ్డేపల్లి దాసు,భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి గుండు కృష్ణ గౌడ్,భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్,భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బండారు జహంగీర్,ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజ్,ఆలేరు అసెంబ్లీ కార్యదర్శి బూరుగు ప్రవీణ్,భువనగిరి అసెంబ్లీ కార్యదర్శి కేతావత్ రవి నాయక్,భువనగిరి అసెంబ్లీ బి వి ఎఫ్ కన్వీనర్ సిల్వర్ మహేందర్,పోచంపల్లి మండలఅధ్యక్షుడుమీసాల సైదులు,భువనగిరి పట్టణ అధ్యక్షుడు బర్రె నాగేష్,అడ్డగూడూరు మండల అధ్యక్షుడు చెడిపల్లి వంశీ,మోత్కూరు మండల అధ్యక్షుడు జిట్ట మహావీర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసి పట్టుబడ్డ యువకుడు

## అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన చొప్పదండి పోలీసులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)(జులై.13):**
రాగంపేట గ్రామానికి చెందిన కొలిపాక మధు కుమార్ అనే యువకుడు వివిధ చెడు వ్యసనాలకు బానిసై ఉచిత డబ్బు సంపాదించాలని కోరికతో ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్స్ వాడుకుంటూ డబ్బు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని అనుకుని రాగంపేట గ్రామంలోని కొమురయ్య గారి ఇంటిలో తేదీ 8 జూలై రోజున పట్టపగలు ఇంటిలో ఎవరు లేని సమయంలో లోపలికి ప్రవేశించి తాళం వేసి ఉన్న బీరువాను పగలగొట్టి అందులో దాచి ఉంచిన ఒక తులం బంగారం మరియు 22 వేల రూపాయల నగదు దొంగిలించి నాడు అదే రోజు ఫిర్యాదు తీసుకున్నటువంటి చొప్పదండి ఎస్ఐ తమ సిబ్బందితో దర్యాప్తు నిర్వహించి ఇట్టి వ్యక్తిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది.అరెస్ట్ అయిన యువకుడి నుండి బంగారం మరియు డబ్బులు రికవరీ చేసి, అతన్ని న్యాయ స్థానం నందు హాజరుపరచడం జరిగినది ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. యువతకుమంచిఆలోచనసరళిపెంపొందించుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అదేవిధంగాగ్రామాలలోమరియుప్రధానమైనటువంటి కూడలిలో గ్రామ ప్రజలు మరియు ఇతర



సంఘాల సహకారంతో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి గారిని మరియు సిబ్బంది ఏ ఎస్ఐ సమ్మయ్య, అనిల్ కుమార్, బి శ్రీధర్ మరియు ఎండి ఖలీఫాలనులను అభినందించడం జరిగినది

## కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పాలాభిషేకం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూలై 13:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యంల చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బిసి అభ్యర్థులను గెలిపించి నిబద్ధతో పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షులు చందు, గుర్రం నీరజ భూంరెడ్డీ, పేరుమండ్ల గంగయ్య గౌడ్, కొట్టే అశోక్, వొల్లల కృష్ణాహరి, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, తొడేటి దేవిడ్, మావురపు రాములు, దుస కైలాషపతి, నేరుమట్ల మల్లేశం, మార్కెట్ డైరెక్టర్స్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, పతిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, మారం శ్రీనివాస్, పేరుక శ్రీనివాస్, హన్మంతు రెడ్డి, మచ్చ రమేష్, అనుమాండ్ల సత్యం పెద్ది శ్రీనివాస్, పాలురి ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్ నల్లాల అఖిల్, చన్ పాషా, బండారి రాజేష్,చాంద్ పాషా, నెల్లి సంతోష్ బోడిగె తిరుపతి, పిట్టల వెంకటేష్, నూనె శేఖర్, రవీందర్ రెడ్డి, నూనె చందు, రాజన్నల తిరుపతి, వెల్మ తిరుపతి రెడ్డి ,నరుకుల్ల గంగరాజు, చీకట్ల గంగారాజు, జక్కుల జనార్దన్, జహంగీర్, రజాక్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## జిల్లా కార్యవర్గ సభ్యులను ఘన సన్మానం

**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.13)(జనసముద్రం న్యూస్ ):**
మెట్పల్లి పట్టణంలోనిలి టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జగిత్యాల జిల్లా కార్యవర్గంలో పట్టణానికి చెంది న మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు భాశెట్టి హరీష్, సాజిద్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,తోగిటి నాగరాజు,



శ్రీరాముల శ్రీనివాస్ ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రతీ రోజు వ్యాయామం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని

## టౌన్ సీఐ మహేందర్ రెడ్డి



**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 13**
మహబూబబాద్ పట్టణ పరిధిలో ప్రతీ రోజు వ్యాయామం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి పిఎస్ నుండి ఎన్టీఆర్ స్టేడియం తిరిగి ఎన్టీఆర్ స్టేడియం నుండి పిఎస్ వరకు 5 కి,మీ,,ల రన్నింగ్ లో పాల్గొన్నారు. అనంతరం టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 24/7 ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉండే ప్రతి పోలీస్ అధికారికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుందని, శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తద్వారా ఉద్యోగంలో చక్కటి ఫలితాలు సాధించవచ్చని, ప్రతీ ఒక్కరు వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలియపరచినారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తు సైబర్ నేరాల యుగం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కోరుట్ల సీఐ సురేష్ బాబు

**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.13)(జనసముద్రం న్యూస్ ):**
మెట్పల్లి పట్టణంలోని భవిష్యత్తు సైబర్ నేరాల తోనే నిండి ఉంటుందని ప్రజలు అవగాహనతో జాగ్రత్తలతో ఉండాలి కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు తెలిపారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సైబర్ నేరాలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, గంటలోపు ఫిర్యాదు చేసినవారికి నష్టాన్ని తిరిగి రాబట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. దీనిని "గోల్డెన్ అవర్"గా పేర్కొన్నారు.



ఇప్పటికే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్ మాల్వేర్, సోషల్ మీడియా మోసాలు, జాబ్ స్కామ్స్, డిజిటల్ అరెస్టు మోసాలు, లాటరీ/గిఫ్ట్ ఫ్రాడ్స్, క్రెడిట్ కార్డ్ మోసాలు వంటి ఎన్నో మోసాలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.
పౌరులు వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాలలో వస్తున్న అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్ను డౌన్లోడ్ చేయరాదు అవి మొబైల్ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని తెలిపారు. ఇక ఇన్వెస్ట్మెంట్ స్కామ్స్ విషయంలో, అధిక లాభాల ఆశతో డబ్బులు పంపిస్తూ చివరికి మోసపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
అంతేకాకుండా, ఇతరులకీ ఓటిపి, బ్యాంక్ వివరాలు, డెబిట్/క్రెడిట్ కార్డు నంబర్లు ఇవ్వొద్దని, ఎటువంటి సందేహాస్పద సందేశాలు వచ్చినపుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.
ప్రజలంతా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమ ఆర్థిక, వ్యక్తిగత భద్రతను కాపాడుకోవచ్చని సీఐ సురేష్ బాబు పేర్కొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

## మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 13**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని భూపతి పేట భీముని పాదం లైన్ తండా మీదుగా గూడూరు మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం లేక ఏజెన్సీ ప్రాంతాలలోగిరిజనులు తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను విన్నవించారు.
.దానికి సానుకూలంగా స్పందించినా మంత్రి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు....



## వైఎస్ఆర్ సిపి నాయకుడు గురుమూర్తిని పరామర్శించి న శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ జూలై 13**
లక్కిరెడ్డిపల్లె మండలం మండలం లోని కస్తూరి రాజుగారిపల్లె గ్రామం గుర్రయ్యగారిపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు గురుమూర్తి ఇటీవల గుండె జబ్బుకు గురై చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. గురుమూర్తినిశనివారంవైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి
ఆరోగ్యపరిస్థితులనడిగి తెలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ సిద్ధక రామచంద్రా రెడ్డి, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు పచ్చిపాల ధర్మారెడ్డి, వాసుదేవుడు, గంగయ్య, దిలీప్ రాజు, బాలకృష్ణా రెడ్డి,రేపన వెంకటేష్, ఉప సర్పంచ్ చిన్నప్ప, సభాపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి బీసీ కాలనీ లో జరిగిన సుపరిపాలన లో

## తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూలై 13, కారంపూడి**
తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణం బీసీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, రూ. 20 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు, భూమి పూజ చేసి,కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు.



ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram